

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం
6-12-2023
పేజీలు 7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# ఐదు జిల్లాల్లో అప్రమత్తం

## ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్





**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** 'మిచాంగ్' తుఫాను ప్రభావంతో వర్షాలు, గాలుల కారణంగా కలిగే విద్యుత్తు ప్రమాదాలు, అంతరాయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు, అంతరాయాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని తమ టోల్ ఫ్రీ నంబర్ 1912కు తెలియజేయొచ్చన్నారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ విద్యుత్తు పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు సంస్థ డైరెక్టర్లు, ఐదు సర్కిళ్ల అధికారులకు అవసరమైన సూచనలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

**వీటికి విద్యుత్ తప్పనిసరి**

తుపాను సహాయక కేంద్రాలు, ఆస్పత్రులకు తప్పనిసరిగా విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్ల ఎస్ఈలను సీఎండీ పృథ్వీ ఆదేశించారు. తుఫాను ప్రభావానికి తెగిపడిన విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాంగం, పరికరాలు, సిబ్బంది అందుబాట్లో ఉండాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే ఆపరేషన్స్ డైరెక్టర్ బి. రమేష్ ప్రసాద్ రాజమండ్రి సర్కిల్, ప్రాజెక్టుల డైరెక్టర్ ఏవీవీ సూర్యప్రతాప్ ఏలూరు సర్కిల్లో పునరుద్ధరణ చర్యల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారన్నారు.

### ఇవిగో.. కంట్రోలు రూంలు!

వినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్తు అంత రాయాల ఫిర్యాదులు, సమస్యల్ని నమోదు చేసుకునేందుకు ఐదు జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. తెగి పడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, స్తంభాలు, లైన్లపైన పడిపోయిన చెట్లు/ చెట్లకొమ్మలు, వ్యవహరించాలని, వాటి సమాచారాన్ని టోల్ ఫ్రీనంబర్ 1912, వాట్సాప్ చాట్ నెంబర్ 8500001912, కంట్రోలు రూంల ఫోన్ నంబర్లకు సమాచారం అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.టోల్ ఫ్రీ నెంబర్ :1912, కార్పొరేట్ ఆఫీస్: 9440816373, శ్రీకాకుళం: 9490612633, విజయనగరం : 9490610102, విశాఖ: 7382299975, ??: 7382299960, ఏలూరు: 9440902926

# విశాఖలో కుంభవృష్టి



### సెలవు ప్రకటించిన విద్యా సంస్థలు

### 24గంటలూ అందుబాట్లో కంట్రోల్ రూం

### రెవెన్యూ సిబ్బందితో సమీక్షించిన కలెక్టర్







**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మిచాంగ్ తుపాను ప్రభావం విశాఖలోనూ తీవ్ర ప్రభావం చూపించింది. సోమవారం పలు చోట్ల వర్షం కురిసినప్పటికీ అర్ధరాత్రికి కాస్త విరామ మిచ్చింది. అయితే మంగళ వారం ఉద యం నుంచి మాత్రం దంచికొట్టింది. మధ్యమధ్యలో కాస్త ఆగుతున్నా ఒకేసారి భారీ వర్షాల స్థాయిలో పడింది. దీంతో జనం రోడ్లమీదకు రాలేకపోయారు. వర్షపునీటితో రోడ్లన్నీ నిండిపోయాయి. పిల్లలకు సెలవులివ్వడంతో ఇళ్లకే పరిమితమైపోయారు. కూలీలకు ఉపాధి పోయింది. రైతులకు కన్నీరే మిగతా 2లో

### మిలీనియం మెరిటోరియస్ స్కాలర్షిప్

# పరీక్షకు 1000 మంది ఎంపిక

### వివరాలు వెల్లడించిన సెంట్రల్ మేనేజర్ రవికుమార్



**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భముగా నిర్వహించిన MAT (MILLENNIUM APTITUDE TEST–2023) మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్షకు 2562 మంది హాజరైతే 1000 మంది పరీక్షల్లో విజయం సాధించినట్లు మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన మొదటి 5 మంది విద్యార్థులకు ప్రకటించిన రీతిలో బహుమతులు ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. వీటిలో మొదటి బహుమతి సి.హెచ్ మనోజ్, (గీతంయూనివర్సిటీ) - రూ .50000/- 2వ బహుమతి జి.వి.ఎస్.ఎస్.మధులిత (ఆంధ్ర యూనివర్సిటీ)- ల్యాబ్ టాబ్, 3వ బహుమతి అర్.అర్జున రావు (శ్రీ బాలాజీ డిగ్రీ కాలేజీ )- ట్యాబ్, 4వ బహుమతి వి.అమృత ఖాయ ( సితం కాలేజీ )- వాచ్, ఐదవ బహుమతి ఎన్. సంతోష్ కుమార్ (శ్రీ బాలాజీ డిగ్రీ కాలేజీ) మిగతా 2లో

# నేటి జీవీఎంసీ వాయిదా కౌన్సిల్ వాయిదా

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నందు బుధవారం అనగా 06-12-2023 వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించ తలపెట్టిన జీవీఎంసీ సర్వసభ్య (సాధారణ) సమావేశాన్ని బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను కారణంగా వాయిదా వేయడమైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. మిచౌంగ్ తుఫాను కారణంగా ఉత్పన్నమైన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా , నగరంలో గల ప్రజలకు అందిస్తున్న సేవలలో, సహాయక చర్యలలో ప్రజాప్రతి నిధులు, వార్డు కార్పొరేటర్లు, జీవీఎంసీ యంత్రాంగం నిమగ్నమైయున్నందున.., డిప్యూటీ మేయర్లు, గౌరవ ఫ్లోర్ లీడర్ ల అభ్యర్ధన మేరకు మరియు జీవీఎంసీ కమిషనర్ వారి సిఫారసు మేరకు, జీవీఎంసీ సర్వసభ్య( సాధారణ) సమావేశాన్ని వాయిదా వేస్తూ, తదుపరి సమావేశం నిర్వహించు తేదీని త్వరలో తెలియజేస్తామని మేయర్ ప్రకటన ద్వారా తెలిపారు.

### ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ఆధునీకరణ పనులు చేపట్టండి



6 లో

### కాల్సినేడ్ అల్యూమినా హ్యాండ్లింగ్‌లో

# నూతన రికార్డు



**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోర్టు అధారిటీ మరో నూతన రికార్డును నెలకొల్పింది. ఒకే నెలలో 7630 మెట్రిక్ టన్నుల కాల్సినేడ్ అల్యూమినా ను హ్యాండిల్ చేయడం ద్వారా నూతన రికార్డ్ నమోదైంది. ఈస్ట్ క్యూ 3 బెర్త్ లో నవంబర్ నెలలో సాధించిన రికార్డును బ్రేక్ చేసి నూతన రికార్డును నెలకొల్పింది. ఉత్కల్ అల్యూమినా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఎంవి హెచ్ పిసి నౌక లో సరుకును హ్యాండిల్ చేయడం ద్వారా ఈ రికార్డును నెలకొల్పింది. అదే సంస్థ నవంబర్ 2023లో 7549 మెట్రిక్ టన్నుల కాల్సినేడ్ అల్యూమినాను హ్యాండిల్ చేసింది. ఉత్కల్ అల్యూమినా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నవంబర్ లో తాను నెలకొల్పిన రికార్డును తానే బ్రేక్ చేసి నూతన రికార్డును నెలకొల్పింది. తద్వారా వరుసగా మూడు నెలల పాటు తమ రికార్డును తామే తిరగరాశారు. ఎంవిహెచ్పిసి నౌకకు శ్రావణ్ షిప్పింగ్ సర్వీస్ మరియు ఈశ్వర్ షిప్పింగ్ సర్వీసులు స్టీమర్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు.ఈ రికార్డును సాధించడంలో కృషి చేసిన స్టీమర్ ఏజెంట్లను, స్టివెడోర్స్ ను పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు అభినందించారు. పోర్టు ట్రాఫిక్ మేనేజర్ బి.రత్న శేఖర్ రావును పోర్టు చైర్ పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో పోర్టు మరింత ప్రగతిని కనబరచాలని చైర్ పర్సన్ ఆకాంక్షించారు. పోర్టు సిబ్బంది మరింత కృషి చేయడం ద్వారా మంత్రిత్వ శాఖ విధించిన టార్గెట్ ను అధిగమించాలని సూచించారు. రికార్డును సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగం సిబ్బందిని పోర్టు డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీ దుర్గేష్ కుమార్ దూబె, కార్యదర్శి వేణుగోపాల్ అభినందించారు.

# తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనుటకు జిల్లా సిద్ధం

### సాలూరులో పర్యటించిన నిశాంత్ కుమార్



**పార్వతీపురం,సాలూరు, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మిగ్ జామ్ తుఫాను తీవ్రతను ఎదుర్కొనుటకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడించారు. వాతావరణ శాఖ హెచ్చరిక అందిన వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వివిధ శాఖలు చేపట్టాల్సిన పనులను రెవిన్యూ డివిజనల్ కార్యాలయాలు, అన్ని మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశారు. కళ్ళాలలో ధాన్యం ఉండటంతో అయోమయ స్థితిలో ఉన్న రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వ్యవసాయ, పౌర సరఫరాల సంస్థకు ఆదేశాలు జారీ చేసిన పిదప శని వారం నుండి తరలింపు ప్రారంభించి, ఆదివారం అర్ధ రాత్రి వరకు తరలించారు. ప్రారంభించి మధ్యాహ్నం నాటికి పూర్తిగా మిల్లులకు చేర్చారు దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకా ఎక్కడైనా ధాన్యం ఉంటే వ్యవసాయ సహాయకునికి సమాచారం అందించాలని ఆయన కోరారు. వరద అవకాశం ఉన్న చెరువులు, వాగులు, వంకల వద్ద, ప్రమాదకర క్రాసింగ్ ల వద్ద వాలంటీర్లను ఏర్పాటు చేసి ఎవరూ దాటకుండా చర్యలు చేపట్టారు. గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించారు. రవాణాకు, తాగునీటికి, విద్యుత్ కు, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ఎటువంటి సమస్య ఏర్పడకుండా పక్కా కార్యాచరణ ప్రణాళికతో జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.కాగా మంగళవారం తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం ఉదయం నుండే మిగ్ జామ్ తుఫాను తీవ్రత దృష్ట్యా క్షేత్ర స్థాయిలో పర్యటన ప్రారంభించారు. సాలూరు, పాచిపెంట మండలాల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు పరిస్థితులను తనిఖీ చేశారు. సాలూరు పట్టణంలో కాలువలు, లోతట్టు ప్రాంతాలలో పర్యటించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సాలూరు మండలం శివరాంపురం గ్రామం సమీపంలో గెడ్డ ఉండటంతో ఆ గ్రామ పరిస్థితి, అచ్చుట అధికార యంత్రాంగం సన్నాహక చర్యలు పరిశీలించారు. పాచిపెంట మండలంలో పర్యటించి అచ్చటి పరిస్థితులు అంచనా వేశారు. సాలూరు, పాచిపెంట మండల రెవిన్యూ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. పూర్తి అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం, మనుష్య, జంతు

### కులమైనా, కలమైనా మీలా ఎవరైనా

# దుర్వినియోగం చేశారా.. రామోజీరావు..?

### -పేర్లుకూడా పూర్తిగా రాసే ధైర్యం లేక డొంకతిరుగు కథనాలు

### -తుఫాను పట్ల అప్రమత్తంగా ఉన్నాం.

### విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి





**విజయనగరం టౌన్, డిసెంబర్ 5,మేజర్‌న్యూస్:** ప్రజలు తిరస్కరించిన చంద్రబాబును, ప్రజలు భూస్థాపితం చేసిన టీడీపీని తిరిగి లేపడానికి రామోజీరావు పడుతున్న అష్టకష్టాలు చూస్తే పాపం అనిపిస్తోందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు.మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఈ ప్రభుత్వంలో ముఖ్య నాయకులు ప్రజా ఆదరణ ఉన్న నాయకులను లక్ష్యంగా చేసుకుని ఒక్క ఆధారం లేకుండా పేర్లుకూడా పూర్తిగా రాసే ధైర్యం లేక డొంకతిరుగు కథనాలు రాస్తూ వారి నైతిక స్థైర్యం దెబ్బ కొట్టాలని ప్రయత్నం చేస్తున్న ఈనాడు రామోజీరావు వ్యూహాలు ఎప్పుడో పాచిపోయాయని విమర్శించారు. ఇలాంటి పిచ్చి రాతలకు ఎవరు భయపడరని రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని స్పష్టం చేశారు.అసలు ఈనాడు దినపత్రికకు విలువల్లేవు.. వాస్తవాలకు మసిపూసి, అబద్ధాలు ప్రచారం చేస్తూ దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారు కాబట్టే ప్రజలు ఈనాడు పత్రికను చదవడం మానేశారన్నారు. కనుకునే ఉచితంగా ఈనాడు పత్రికను ప్రజలకు పంచి ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది అని పేర్కొన్నారు.అసలు కబ్జాదారులు ఎవరు, ఈరాష్ట్రాన్ని దోచుకున్నది ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని విశాఖలో నీ పత్రిక కోసం ఇచ్చిన స్థలాన్ని కబ్జా చేస్తే కోర్టు మొట్టికాయలు వెయ్యలేదా.. ఎవరో వర్మ స్థలానికి ల్యాండ్ అక్విజేషన్ కింద నువ్వు పరిహారం కొట్టేయలేదా.. హైదరాబాద్లో ఈనాడు స్థలం కొట్టేసే ప్రయత్నాలు ప్రజలకు తెలియవా.? ప్రశ్నించారు. చివరకు మీ బంధువు ఎంవీవీఎస్ మూర్తి విశాఖలో అత్యంత ఖరీదైన 37 ఎకరాల భూమిని కబ్జా చేయలేదా..? ఇలాంటి దోపిడీలన్నీ నువ్వుచేసి, కబ్జాలన్నీ నువ్వుచేసి వేరేవారిగురించి రాస్తే ఎట్లా..?అని ప్రశ్నించారు. కులమైనా, కలమైనా మీలా ఎవరైనా దుర్వినియోగం చేశారా.. అలా దుర్వినియోగంచేసిన దొంగల ముఠా మీది కాదా రామోజీరావు.. అని ధ్వజమెత్తారు.భారీ తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సిద్దంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మిగతా 2లో

# దసపల్లా ప్రభుత్వ భూములు కాజేయడానికి రంగం సిద్ధం

### జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్





**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 5: దసపల్లా భూములు ప్రభుత్వ భూములని వాటిని కాపాడుతామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పి, అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, వైసీపీ నేతలతో కాజేయడానికి రంగం సిద్ధం చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం హెరిటల్ మేఘాలయలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ దసపల్లా భూములు ప్రభుత్వానివా, ప్రైవేటువా అని ఆర్టీఐ ద్వారా అడిగినప్పుడు, అవి ప్రభుత్వ భూములని, 22/ఏ లో ఉన్నాయని గత నవంబర్లో మిగతా 2లో

# ప్రతీ గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### -అన్నం పేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

### -శాసనసభాపతి తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస,బూర్జ,డిసెంబర్5,మేజర్‌న్యూస్:** రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు మధ్యవర్తులను దళారులను నమ్మవద్దని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని అన్నారు. మంగవారం బూర్జ ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాఫ్ చేసుకున్న ప్రతి రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి రైతులు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్ మిగతా 2లో

## కులమైనా, కలమైనా మీలా ఎవరైనా దుర్వినియోగం చేశారా.. రామోజీరావు..?

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసి, అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకున్నారని ఆయన వెల్లడించారు. సిఎం నిరంతరం అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ, తుఫాను ప్రభావాన్ని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తీరప్రాంతంలో హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా, ఎటువంటి పరిస్థితి తలెత్తినా ఎదుర్కొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ దళాలను సిద్దంగా ఉంచారని తెలిపారు.వాతావరణ శాఖ సూచనలను బట్టి మిఛాంగ్ తుఫాను ప్రభావం మన జిల్లాపై పెద్దగా ఉండే అవకాశం లేదన్నారు. అయితే భారీ వర్షాలు పడవచ్చన్న సూచనలు మాత్రం ఉన్నాయని, కోతకొచ్చిన వరిపంట నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. తడిచిపోయిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ధాన్యాన్ని ఆఫ్‌లైన్లో అయినా కొనుగోలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనువాసుల నాయుడు, అంబళ్ళ శ్రీరాముల నాయుడు తదితరులు పాల్గొన్నారు

# విశాఖలో కుంభవృష్టి

(మొదటి పేజీ తరువాయి)

మిగిలింది. అయితే మంగళవారం సాయంత్రానికి తుపాను బాపట్ల తీరంలో తీరం దాటనుందనే వార్తలొస్తుండడంతో విశాఖ జిల్లా యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 24గంటలూ పని చేసేలా కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.

# పరీక్షకు 1000 మంది ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

– బ్యాగ్, ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 500 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ తో పాటు ఆయా కోర్సుల్లో చేరిన వారికీ 35 శాతం ఫీజు రాయితీ ఇస్తామన్నారు. మిగిలిన 500 ర్యాంకులు సాధించిన వారికి 25శాతం ఫీజు రాయితీ వర్తిస్తుందని వివరించారు. ఈ మెరిటోరియస్ స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులను ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ %డ% జాబ్ ఫెయిర్ )గాది శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భముగా మేనేజ్మెంట్ కేకు కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేసారు. అదేవిధంగా స్కాలర్‌షిప్ పరీక్షకు సహకరించిన ఆయా మేనేజ్మెంట్ వారికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తుఫాన్ ప్రభావాన్ని

# ఎదుర్కొనుటకు జిల్లా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణ నష్టం జరగరాదని ఆయన ఆదేశించారు.అన్ని మండలాల్లో రహదారుల క్లియరెన్స్ బృందాలు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ పునరుద్ధరణ బృందాలు జెసిబిలు, ట్రాక్టర్లు, విద్యుత్ రంపాలు తదితర సామగ్రితో సిద్ధంగా ఉన్నాయి. జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట రావు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోగల కంట్రోల్ రూం నుండి పర్యవేక్షణ జరుపుతున్నారు. జిల్లాలో మంగళవారం ఉదయం 8.30 గంటల నాటికి 8.9 ఎం ఎం వర్షపాతం నమోదు కాగా, ఉదయం 8.30 నుండి 12 గంటల నాటికి కేవలం 1.80 ఎం ఎం సరాసరి వర్షపాతం నమోదు అయింది. మక్కువ మండలంలో అత్యధికంగా 18.8 ఎం ఎం వర్షపాతం నమోదు అయింది.

## దసపల్లా ప్రభుత్వ భూములు

# కాజేయడానికి రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మార్వో నోటీసులు విడుదల చేశారని గుర్తు చేశారు. గ్రౌండ్ రెంట్ పట్టాలుగా ఉన్న దసపల్లా భూములను ప్రైవేటు వ్యక్తులకు ఏ విధంగా కట్టబెట్టారని ప్రశ్నించారు. నిషేధిత జాబితాలో ఉన్న దసపల్ల భూములను, బ్రోకర్ దాట్ల సుబ్బరాజుకి 2700 గజాలలో భవన నిర్మాణానికి ఏ విధంగా పరిమిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. నిషేధిత జాబితా లో ఉన్న 40 అడుగుల దసపల్లా రోడ్డులో 100 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును జీవీఎంసీ అధికారులు ప్రజాధనంతో వేస్తున్నారన్నారు. దసపల్లా భూములను ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నేతలకు దారా దత్తం చేశారని సాక్షాధారలతో గతంలో బయటపెట్టామని చెప్పారు. సర్క్యూట్ హౌస్ నుండి నౌరోజీ రోడ్‌కి రహదారులు ఏర్పాటు చేస్తున్నారని, వైసీపీ ఎంపీ కుటుం బం కోసం జీవీఎంసీ మాస్టర్ ప్లాన్ ఇచ్చారని వెల్లడించారు. కురుపాం రాజులు ఆ భూములను ప్రభుత్వానికి ఇచ్చారని, ప్లాన్ పెండింగ్ లో ఉండగా, 84 ఫ్లాట్లకు నిబంధనలు తుంగలో తొక్కి జీవీఎంసీ టాక్స్ ఏ విధంగా వేశారని ఆయన నిలదీశారు. వీటికి ప్లాన్ అప్రూవల్, ఆక్యుపేషన్ సర్టిఫికెట్లు లేవన్నారు. దీనికి రాష్ట్ర మున్సిపల్ అధికారి సీనియర్ ఐఏఎస్ ఎర్ర శ్రీలక్ష్మి కారణమని, ఆమె మరల జైలుకి వెళ్లడం ఖాయం అన్నారు. ఇప్పటికే విశాఖలో వందల ఎకరాల భూమలను వైసీపీ నాయకులు కబ్జా చేస్తున్నారని విమర్శించారు. దసపల్లా భూముల డబ్బులతో ఎన్నికలలో గెలుద్దాం అనుకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్ కందుల నాగరాజు, జనసేన చోడవరం ఇంచార్జ్ పీవీఎస్ ఎన్ రాజు, పసుపులేటి ఉషాకిరణ్, రేవతి పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్!

**- సంక్షేమంతోనే అభివృద్ధి అని నిరూపించిన సీఎం జగన్మోహన్ రెడ్డి**

**- ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** సంక్షేమము తోనే అభి వృద్ధి అని నిరూపించిన దేశం లోనే ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండ ల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశ ర్ల బాపూజీనాయుడులు అన్నారు. మానమ్మకం నువ్వే జగన న్న కార్యక్రమంలో భాగం గా మంగళవారం మండల పరిధి లోని తోటపల్లి సచివాలయం పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబం ధించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామా రావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూ జీనాయుడు లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పాలనలో ప్రజలకు సంక్షేమం అందించడంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. కోట్లాది రూపాయలను వివిధ రూపాల్లో పేదల అభివృద్ధి ఆర్థిక స్వావలంబన కోసం సీఎం జగన్ అందించడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పాలనకు ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాల్గొన్న స్పష్టమైన తేడాను గమనించా లన్నారు.సంక్షే మంతోనే అభివృద్ధి అనినిరూ పించి విద్య వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులతో మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిగా ఆశీర్వ దించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడి తల్లి,ఈవోపీఆర్డి ఎల్ గోపాల రావు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది గులిపల్లి ప్రవీణ్ కుమార్ , గ్రామ రెవెన్యూ అధి కారి తాతా రవికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సూరి శ్రీనివాసరావు,నీరస రవి కుమార్, గ్రామ సచివాలయ ఎంఎల్‌ఓ పెరుమాళ్ళ వాసుఆ చారి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి గారి లక్ష్యమన్నారు.దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నేరుగా విక్రయించాలన్నారు రైతులు తన పండించిన పంటను కనీసం మద్దతు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు,జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర టిట్కో డైరెక్టర్ కండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ లు బుడుమూరు సూర్యారావు, డి సి ఎం ఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు స్థానిక నాయకులు కొరికాన శంకర్రావు, గోంగ్రు సుధాకర్,మామిడి ఆదినారాయణ,సురేష్ దొర ఇప్పిలి సిమ్మయ్య, గార రాంబాబు, యువజన పార్టీ అధ్యక్షులు శ్రీను, మరియు వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేడు పాఠశాలలకు సెలవు

## ఎంఈఓ నాగభూషణరావు వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** తుఫాన్ కారణంగా ప్రభుత్వం బుధవా రం పాఠశా లలకు సెలవు ప్రకటించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూషణరావు తెలిపారు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం లో మంగళవారం స్థానిక విలేక రులతో మాట్లాడారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం పాఠశాలలకు సెలవు ప్రకటించామని పేర్కొ న్నారు. తుఫాన్ కారణంగా గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యార్థుల సురక్షిత చర్యల్లో భాగంగా సెలవును ప్రకటించేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వడం జరిగింద న్నారు. అయితే ఉపాధ్యాయులు, సిబ్బంది, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు అందుబాటు లో ఉండాలని పేర్కొన్నారు.ఈ మేరకు మండ ల పరిధిలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లతో పాటు ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని ఎంఈఓ నాగభూషణరావు తెలిపారు.

## తుఫాన్ పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తం

**- గ్రామాల్లో త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు**

**- ఎంపీడీవో పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** తుఫాను కారణంగా గ్రామాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా ఉండే లా అవసరమైన చర్యలు చేప ట్టామని మండల పరిషత్ అభి వృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రక్షిత మంచి నీటి పథకాల్లో పూర్తిస్థాయిలో త్రాగు నీరును నిల్వ ఉంచేలా గ్రామపంచాయతీ కార్యదర్శుల కు తెలియజేయడం జరి గిందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం నిర్వ హణపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచనలు సలహాలను అంద జేశామ న్నారు. తుఫాన్ పై అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో దండోరా వేయిం చడం జరిగిందన్నారు. అదేవిధంగా అత్యవసర మైతే తప్ప ప్రయాణాలను వా యిదా వేసుకోవాలని తెలియ జేయడం జరిగిందన్నారు. తుఫాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఇళ్లు నుంచి బయటికి రావద్దని కోరారు.

## భూ హక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ జిలా వ్యాప్తంగా న్యాయవాదులు నిరసన



**విజయనగరం లీగల్, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలులో తెచ్చిన భూ హక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ తమ విధులను నిర్వహించకుండా నిరసన జిల్లా వ్యాప్తంగా తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఆయా సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక న్యాయ వాదుల సంఘ అధ్యక్షులు సిహెచ్ దామోదర రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలి విడతగా రెండు రోజులు తమ విధులకు హాజరు కాకుండా వారి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దామోదర రావు మాట్లాడుతూ చట్టాలను తయారు చేసేటప్పుడు సాధ్యాసాధ్యాలను, లోటు పాట్లను పరిశీలించిన మేరకు అమలు తెస్తే అందరికీ అందుబాటు వుంటుంది అన్నారు. సీనియర్ న్యాయ వాదులు కే కృష్ణ మూర్తి,బి సత్యనారాయణ, కే శ్రీహరి శర్మ యల్ సత్యనారాయణ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలులో తెచ్చిన భూ హక్కు చట్టం హేతుబద్దంగా లేదు. ఈ చట్టం వలన ఆస్తి హక్కు పరిరక్షణ లో కోర్టుల కు న్యాయ పరిమితి , నిబంధన , పరిధి లేకపోవడం వలన అసలు హక్కు దారులకు తీవ్ర నష్టం, ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తోంది అని ముక్త కంఠంతో అభిప్రాయాన్ని వెల్లడించారు. చట్టం అమలు చేయాలని ఆలోచన వున్నప్పుడు న్యాయ నిపుణులు, మేధావుల అన్ని వర్గాల వారితో చర్చించిన అనంతరం పౌరుల ప్రాథమిక హక్కులను హరించడం,భంగం కలగ కుండా సహేతుకంగా వుండేలా చర్యలు తీసుకున్న తర్వాత అమలు చేయాలని అన్నారు. కొత్త భూ హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వినతి పత్రాన్ని పంపుతామని చెప్పారు. తదుపరి దిశలో తగివిధంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## కందిపూడి గ్రామంలో రోడ్లన్నీ చెరువును తలపించాయి

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో కందిపూడి గ్రామంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా మంగళవారం ఉదయం నుంచి కుండపోత వర్షం కురుస్తుంది. ఈ వర్షానికి గ్రామంలో రోడ్లన్నీ చెరువుల నిండు ఉన్నాయి. ఈ రోడ్ల మరియు డ్రైనేజీ సమస్య గురించి అధికారులకు గతంలో ఎన్నోసార్లు తెలియజేసిన ఎవరూ పట్టించుకోవట్లేదు అని తెలిపారు. ఈ సమస్యపై సచివాలయం ముందు నిలిచి ఉన్న వర్షం నీరు దగ్గర గ్రామ స్థానిక ప్రజలు సమావేశం అయ్యారు.

# మిచాంగ్ తుఫాను వర్షాలతో తడిసి ముద్దైన వరికుప్పలు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

## నేలకొరిగిన వరిపంట ఆందోళనలో రైతన్నలు

పద్మనాభం, డిసెంబర్5,మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో పశ్చిమ ఆగ్నేయ దిశలో ఏర్పడిన మిచాంగ్ తుఫాను వల్ల కురుస్తున్న వర్షాలుతో పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో వరిపంట తడిసి ముద్దంది. దీంతో రైతన్నలు ఆంధోళన చెందుతున్నారు. కృష్ణాపురం, అనంతవరం, గెద్దపేట, మద్ది, బాందేవుపురం, పాండ్రంగి, పద్మనాభం, రెడ్డిపల్లి, కోరాడ, పొట్నూరు తదితర గ్రామాలలో ఇటీవల తుఫాను హెచ్చరిక వల్ల కొందరు రైతులు వరిపంట కోసి గాలి దిబ్బలు వేసారు. మరికొందరు రైతులు పంటకొచ్చిన వరిపంటను కొయ్యకుండా మడులలో వదిలేసారు. అయితే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మడులలో నీరు చేరి కొయ్యని వరిపంట నేలకొరిగింది. దీంతో రైతులు లబోదిబో మంటున్నారు. అలాగే వరిదిబ్బలు చుట్టూ నీరు చేరడంతో రైతులు ఆనీటిని తీయడానికి అనేక అవస్థలు పడుతున్నారు.ఇటు చూస్తే వర్షం వదలలేదు,



అటు వరిపంట కళ్లముదు నాశనమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి ఈ మిచాంగ్ తుఫాను రైతులను ముంచుతుందా లేదా అని వేచి చూడాలి.

# సిఎం జగన్ పై సిబిఐకి తెలుగు శక్తి ఫిర్యాదు





విశాఖపట్నం, డిసెంబర్ 5 మేజర్ న్యూస్,: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సిబిఐ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. అక్రమ మార్గంలో మరోసారి అందలం ఎక్కేందుకు ప్రయత్నం చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విచారణ జరిపించాలంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం బి.వి.రామ్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి పాల్పడని విధంగా అనైతిక చర్యలకు వైయస్ జగన్ పాల్పడ్డారన్నారు. అతని ఆదేశాల ప్రకారం 26 జిల్లాల ఎన్నికల అధికారులు ఎటువంటి సమాచారం వేయకుండా రాష్ట్ర మొత్తం మీద 175 నియోజకవర్గాలలో కూడా 20 లక్షల మంది ప్రజల ఓటు హక్కును అక్రమంగా తొలగించాలని ఆరోపించారు. ఈ అక్రమంలో వలంటీర్ వ్యవస్థ అత్యంత కీలకంగా పని చేసిందన్నారు. 50 ఇళ్లకు ఒక వలంటీర్ నిఘా పెట్టి వారు ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారనే విషయం తెలుసుకొని మరీ.. ఓటును తొలగించడంలో సహాయకారిగా పనిచేశారన్నారు. కేవలం గరుడ యాప్ ద్వారా ఓట్లు తొలగింపు అక్రమాలు కొనసాగాయన్నారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులలో ఒకటైన ఓటు హక్కును తొలగించిన నేరానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఐపీసి సెక్షన్ 124 ఏ, 409, 420 ప్రకారం కేసులు నమోదు చేయాలని బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే తను ఢిల్లీకి వెళ్లి జగన్ అక్రమాలను జాతీయస్థాయిలో బయట పెట్టి అతనిని జైలుకు పంపిస్తానన్నారు.జగన్ అక్రమాల పై తాము చేసిన ఫిర్యాదుకు విశాఖలోని సిబిఐ ఎస్పీ మురళీ రంబా సానుకూలంగా స్పందించారన్నారు. తక్షణమే ఫిర్యాదును తమ పై అధికారులకు పంపిస్తామని.. తద్వారా విచారణ ప్రక్రియ ప్రారంభమవుతుందని సిబిఐ ఎస్పీ తెలియజేసినట్టు బి.వి.రామ్ పేర్కొన్నారు. ఫిర్యాదు లో తెలుగు దేశం పార్టీ విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పపూర్ నికుంజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి

భీమునిపట్నం డిసెంబర్ 5 : స్థానిక తాళ్లవలస పంచాయతీ గొల్లలపాలెం గ్రామానికి చెందిన కొంగరాని రాము(50) చెందిన రూ.లక్ష 25 వేల విలువచేసే గేదె పెద్దిపాలెం గ్రామం హైవే దగ్గర విద్యుత్ షాక్ తో మరణించింది. హైవేలో నిర్మించిన విద్యుత్ ట్రాన్ఫార్మర్ వైరు నేలకు ఆనుకొని ఉండటం వల్లన ఈ ప్రమాదం సంభవించింది.దీనికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని బాధితులు ఆరోపించారు. కనీసం ట్రాన్ఫార్మర్ చుట్టూ ఎటువంటి సేఫ్టీ గోడ నిర్మించకపోవడం వర్షం పడటం వల్ల ఈ ప్రమాదం జరిగింది. గతంలో కూడా రూ 25 వేలు విలువ చేసి గొర్రెపోతు విద్యుత్ షాక్ తో ఇక్కడే మరణించిందని తెలిపారు.



## తుఫాన్ ప్రభావానికి రోడ్లు జలమయం



ఆరిలోవ, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ : ఆరిలోవ ప్రాంతాలలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన రోడ్లు నిండా మునిగిపోయాయి. వాహనాలకు వెళ్లే దారి లేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ప్రధానంగా చిన్న వర్షపు నీటికైనా 12వ వార్డు, పెదగదిలి జంక్షన్లో నీట మునిగిపోతుంది. స్థానిక సంఘ నేతలు ఉన్నత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి పెదగదిలి బి ఆర్ టీ ఎస్ రోడ్డు లో వర్షపునీరు చెరువును తలపించింది. ఆరిలోవ ప్రాంతవాసులు కురుస్తున్న వర్షానికి బయటకు రాని పరిస్థితి ఎదురయింది. కాలువలు, డ్రైనేజీలు నిండిపోయి, చెట్లు పలుచోట్ల నేలకు ఒరిగిపోయాయి. ప్రభుత్వం అధికారులు ఎప్పటికప్పుడు ప్రాంతాల్లో పర్యవేక్షించి జాగ్రత్తలు చేపట్టారు. విద్యుత్ ఆపకుండా ఉంచడంతో ప్రజలకు కొంత ఊరట కలిగించింది. మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో ఎక్కడికక్కడ అధికార బృందాలు హెచ్చరికలు జారీ చేయడం. ప్రజలకు అందుబాటులో ఉండడంతో ప్రమాదాలు తప్పుయి. ఇదేవిధంగా బుధవారం తుఫాన్ కొనసాగితే హనుమంతువాక నుంచి ధారపాలెం వరకు కొండ ప్రాంతంలో ఉన్న ఇల్లు వర్షం దాటికి ప్రమాదం జరిగే అవకాశాలుంటాయని భావిస్తున్నారు. ఈ కొండ ప్రాంత ప్రజలకు ఉన్నతాధికారులు సహాయ చర్యలు చేపట్టాలని ఆయా సంఘాల కోరారు.

## తుఫాన్ ప్రభావంతో చేతికొచ్చిన పంట తడిచిపోయే



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో కేపీ అగ్రహారం గ్రామంలో చేతికొచ్చిన వరి పంట ను రైతులు తుఫానుకు ముందు వరి కోత కోసేశారు. దీంతో ఈ రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పంట మొత్తం నీళ్లలో మునిగింది. అలాగే వరి కోత కోయలేని పంట గాలికి నేలపై ఒరిగిపోయింది. దీంతో రైతులకు తీవ్రమైన నష్టం కలిగింది. ఒక కేపీ అగ్రహారం గ్రామంలోనే కాదు మండలంలో పలు గ్రామాలలో వరి రైతులు పరిస్థితి ఇలాగే ఉందని స్థానికులు తెలియజేస్తున్నారు.

## మిచౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోండి

**తాసిల్దార్ కి వినతి పత్రం ఇస్తున్న జనసేన, టిడిపి నేతలు**



**మెలియాపుట్టి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం పరిధిలో గల సుమారు 16 వేల ఎకరాలలో వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వరిని పండిస్తున్నారు అయితే ఈ ఏడాది అనుకున్న స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడం తో పాటు నీటి సదుపాయం లేక ఇప్పటికే రైతులకి తీవ్ర నష్టం. మరోవైపు ఈ అకాల తుఫాన్ (మిచౌంగ్ తుఫాన్) కారణం గా అకాల వర్షాలు పడటంతో చేతికి అందిన పంటను పలువురు పొలాల్లో వున్నా చేనుకుప్పలు అలాగే కోత యంత్రాల ద్వార నూర్పిడి చేసిన ధాన్యం రాశులు, పంటపొలాలోనే పడిపోయిన చేనుతో రైతంగాన్నికి త్రివ్రమైన నష్టం వాటిల్లింది. కావున దయచేసి జరిగిన నష్టం పై రెవెన్యూ,వ్యసాయ అధికారులు తక్షణమే ప్రాథమిక దర్యాప్తు జరిపి అంచనాలను వేసి రైతన్నలకి తగు న్యాయం చేసే దిశగా ముఖ్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తగు నష్ట పరిహారం అందేలా కృషి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగుదేశం మరియు జనసేన పార్టీల తరుపున కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం, జనసేన పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,దుక్క బాలరాజు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉర్లాన వసంత్, సీనియర్ నాయకులు బసవ భాస్కర్ రెడ్డి, సవలాపురం చంటి, శశి భూషణ్, శోభన్ బాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో మిల్లుల వద్ద రైతులకు ఇబ్బంది కలిగించవద్దు

**- తాసిల్దార్ పి. సరోజినీ**



**మెలియాపుట్టి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** లింగపురం పెద్ద పద్మాపురం పట్టుపురం పూలసారా గంగరాజుపురం గ్రామాలలో నూర్పిడి చేసి భద్రపరుచుకున్న ధాన్యాన్ని మండల వ్యవసాయ అధికారితో కలిసి సందర్శించారు ప్రస్తుత పరిస్థితుల్లో తుఫాను పరిస్థితిని రైతులకు తెలియజేశారు అనంతరం మెలియాపుట్టి మండల మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల వద్ద ధాన్యం సేకరించి మిల్లులకు పంపిస్తున్న తరుణంలో ఏ రైతుకి కూడా మిల్లు వద్ద ఇబ్బంది కలిగించకుండా అన్లోడింగ్ చేసుకోవాలని మిల్లర్లను తాసిల్దార్ ఆదేశించారు ముఖ్యంగా తేమ విషయంలో ఏ రైతుకి కూడా మిల్లర్లు ఇబ్బంది కలిగించరాదని ఆదేశించారు ఏ రైతు అయినా మిల్లు వద్ద ఇబ్బంది కలిగినట్లు తెలిస్తే మిల్లర్ల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి భీమారావు పాల్గొన్నారు.

# మిచౌంగ్ నింపిన విషాద ఘటన

## విద్యుత్ ఘాతానికి యువకుడు బలి

**కొయ్యూరు, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** విద్యుత్ ఘాతానికి గురై యు వకుడు మృతి చెందిన హృదయ విషాదకర ఘటన కినపర్తి పంచాయ తీలో చోటుచేసుకుంది. మండలం లోని కినపర్తి పంచాయతీ రిట్టవాని పాలెం గ్రామానికి చెందిన పొట్టిక వెంకటేష్(25) కినపర్తి గ్రామంలో గల సోదరుడు కిరణ్ ఇంటికి మంగళవారం వెళ్ళాడు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురుగాలులకు విద్యుత్ వైర్లు కిరణ్ ఇంటిని తాకాయి. ఇంటి రేకులు షెడ్ కు విద్యుత్ వైర్లు తగలడంతో కిటికీలు తలుపులకు విద్యుత్ సర్క్యూటైంది. దీంతో వెంకటేష్ విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. ప్రమాదాన్ని గుర్తించి స్పందించిన స్థానికులు హుటాహుటిన క్షతగాత్రుడిని ఏ ఎల్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తుఫాన్ ప్రభావంతో విద్యుత్ ఘాతానికి గురై యువకుడు వెంకటేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడు వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ రీమల శ్రీను గ్రామస్తులు కోరుతున్నారు.

# తుపాను వల్ల నష్టపోయిన జిల్లా రైతులను ప్రభుత్వం అందుకోవాలి

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్



**అనకాపల్లి, డిసెంబర్ 5 మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో మిచౌ%శీ%గ్ తుఫాను వల్ల గాలులు, వర్షాలు పడి పంటలు తడిసి నష్టపోతున్న రైతులకు ఎకరానికి ముప్పై వేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక రింగ్ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక వైపున కరువు, మరొకవైపున అకాల తుఫాను వల్ల రైతులు అనేక ఇక్కట్లు పడుతున్నారని, తుఫాను సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని గత వారం రోజుల నుండి వాతావరణ శాఖ మిచౌ%శీ%గ్ తుఫాను తీవ్రత గురించి హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని అలాగే వ్యవసాయ శాఖ అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని నాగ జగదీష్ అన్నారు. పది రోజుల్లో కోయాల్సిన వరి పంట గాలులకు నేలమట్టం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న, అనకాపల్లి బుచ్చియ్యపేట మునగపాక సహా అనేక మండలాల్లో వరి చేను నేలకొరిగిందని, భారీ వర్షం పడితే ఈ పంట నీట మునిగి పాడవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు. వరిను 9727 ఎకరాల్లో రైతులు కోశారని, 8732 ఎకరాల్లో కుప్పలు వేశారని, నూర్పు చేసిన 1255 మెట్రిక్ టన్నుల ధాన్యం సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రైతులు తెలియజేస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు. ఈ తుఫాను ప్రభావం వల్ల 100 కిలోమీటర్ల వేగంతో భారీ గాలులు వీస్తూ వచ్చే ఈ తుఫానుకు పెద్ద ఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ చెప్పినప్పటికీ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అలర్ట్ గా ఉండవలసిన ఈ విపత్తు పట్ల అధికారులు ప్రభుత్వం మొద్దునిద్ర పోతూ రైతు కష్టాన్ని వరద పాలు చేస్తుందని, నష్ట నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, గతంలో మాండూస్, నివర్ వంటి తుఫాన్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆ అనుభవాలను పరిగణలోనికి తీసుకుని ముందస్తు చర్యలు తీసుకోవడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నాగ జగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. తుఫాన్ పై వారం ముందే సమాచారం ఉన్న రైతులను ఎందుకు అప్రమత్తం చేయలేదని, ఈ ఏడాది అత్యంత భారీ తుఫాను అని హెచ్చరికలు జారీ చేసిన రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యారని, తీరం దాటే సమయములో రాష్ట్రంలో తుఫాను తీవ్ర ప్రభావం చూపునుందని వాతావరణ శాఖ చెబుతుందని, ప్రస్తుతం సిద్ధంగా ఉన్న వరి, ఆరబెట్టిన ధాన్యం రాశులకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని, ధాన్యం రాశులను కాపాడేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రైతులకు అవసరమైన, టార్పాన్లను, గోనే సంచులు పంపిణీ చేయలేదని నాగ జగదీష్ అన్నారు. సముద్రం అల్లకల్లాలంగా మారడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పూడిమడక,రాంబిల్లి తీర ప్రాంతం, రేవు పోలవరం, రాజయ్యపేట తీర ప్రాంతం మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, నాగ జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి , అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, కార్యదర్శి గోకివాడ లోవ కృష్ణ ,ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కిరెడ్డి రమణబాబు, మాడుగుల తెలుగు రైతు అధ్యక్షులు పేరపు కొండబాబు తదితరులు పాల్గొన్నారు

# తీర ప్రాంతాలలో పర్యటించిన అధికారులు



**నక్కపల్లి డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:**:మండలంలోని తీర గ్రామాలలో మంగళవారం తహసిల్దార్ అంబేద్కర్ ఎంపిడిఓ శ్రీనివాస్ పర్యటించారు. తుఫాను ప్రభావం కారణంగా మత్స్యకారులను సముద్రంలో చేపలు వేటకు వెళ్లవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు మత్స్యకారులకు పలు సూచనలు చేశారు తుఫాన్ తీరం దాటి వరకు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు. తీరప్రాంతాన్ని పరిశీలించిన తహశీల్దర్ అంబేద్కర్ సముద్ర తీరాని ఆయన పరిశీలించి,మత్స్యకారులు వారి బోటులు,వలలు సురక్షిత ప్రదేశంలో ఉన్నాయా,లేదా అని అడిగి తెలుసుకున్నారు.సచివాలయ సిబ్బంది,కార్యదర్శిలు, వీర్వోలు,వాలంటీర్లు అందుబాటులో ఉండాలన్నారు.ఎప్పటికప్పుడు సమాచారం తమకు తెలియజేయాలని గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు.

# ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టు లకు కేంద్రం ఆర్థిక సహకారం వివరాలు స్థితి తెలపండి



**అనకాపల్లి, డిసెంబర్ 5 మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో 2021లో ఏడు ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులను ప్రారంభించిందా అని పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ డాక్టర్ సత్యవతి అడిగారు. అలా అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించబడిన ప్రాజెక్ట్‌ల స్థితి, వాటి తాత్కాలిక పూర్తి తేదీ తో సహా మరియు కేంద్రం అందించే ఆర్థిక సహాయం యొక్క వివరాలు తెలపాలని కోరారు. ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటన్నారు. దీనికి ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఓఎఫ్ పి ఐ) సొంతంగా ఎలాంటి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయదన్నారు. అయినప్పటికీ, ఇది తన పథకాల ద్వారా అటువంటి పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తుందన్నారు. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడులో ఉన్న మొత్తం 15 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్ట్‌లు 2021లో సహాయం కోసం ఆమోదించ బడ్డాయన్నారు. వీటిలో, ఆంధ్రాలో ఉన్న 7 ప్రాజెక్ట్‌ల వివరణాత్మక స్థితి ని వివరించారు ఈ ప్రాజెక్ట్‌ల కోసం మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఆర్థిక సహాయంలో ఎటువంటి ఓవర్ రన్ లేదు. సంబంధిత స్కీమ్ మార్గదర్శకాల ప్రకారం, అటువంటి ప్రాజెక్ట్‌లను ఆమోద పత్రం జారీ చేసిన 20 నెలల్లోపు పూర్తి చేయాలన్నారు. అయితే, కోవిడ్ సంబంధిత పరిమితులతో సహా వివిధ కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్‌లలో కొన్నింటిని పూర్తి చేయడంలో జాప్యం జరిగిందన్నారు

17వ సూర్య

అనకాపల్లి-అల్లూరి

# పరవాడలో తుఫాన్ తీవ్రత

**పరవాడ ,డిసెంబర్ 5, మేజర్ న్యూస్:**మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీగా వర్షాలు పడుతున్నాయి. మండల స్థాయి అధికారులు ముందు జాగ్రత్తగా లో భాగంగా తీర ప్రాంతంలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు .మత్స్యకారుల పడవలు తీరానికి దూరంగా తరలించే ఏర్పాట్లు చేశారు. మంగళవారం తుఫాను తీవ్రతతో భారీ గాలులు వేయడంతో పరవాడ గాజువాక ప్రధాన రహదారిలో గౌతు లచ్చన్న సెంటర్ సమీపంలో ఒక షాపుకు చెందిన బోర్డు సమీపంలో ఉన్న కటౌట్లు గాలికి ఎగిరి విద్యుత్ వైర్లపై పడడంతో మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఈ భోనంగి ప్రధాన సబ్ స్టేషన్ నుండి పరవాడ సబ్ స్టేషన్కు వచ్చే విద్యుత్తు లైన్లు కూడా చెడిపోవడంతో ఏపీ ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి మండలంలో కొంత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మరోవైపు ఎండిఓ హేమసుందర్రావు, తాసిల్దార్ కనకారావు తీర ప్రాంతంలో పర్యటించి మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. పోలీస్ శాఖ ద్వారా సిఐ ఈశ్వర రావు ఆధ్వర్యంలో తుఫాను ముందు జాగ్రత్త చర్యలో భాగంగా సిబ్బంది అందరినీ అందుబాటులో ఉంచారు. పరవాడలో వర్షం తీవ్రతకు ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పరవాడలో తుఫాన్ కారణంగా సుమారు 50 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. తుఫాన్ తీవ్రత సందర్భంగా మండల స్థాయి అధికారులు అందరూ కూడా కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని అధికారులు ప్రకటించారు. ఇటువంటి పురత్కార సంఘటనలు జరిగిన వెంటనే మండల స్థాయి అధికారులకు సమాచారం అందించే విధంగా గ్రామస్థాయిలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు అధికారులు సూచనలు చేశారు.

# తుఫాన్ ప్రభావంతో జనజీవనం అతలాకుతలం

## 22 ఎం ఎం వర్షపాతం నమోదు-కూలిన భారీ వృక్షం



**జి మాడుగుల డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** .మండలంలో తుఫాన్ ప్రభావం వల్ల జన జీవనం అతలాకుతలం గా మారింది.మంగళ వారం జి మాడుగుల లో జరగాల్సిన వారపు సంతకు ఈ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది.రైతులు తుఫాను లెక్క చెయ్యకుండా తాము పండించిన పంటలను సంతకు తీసుకు వచ్చారు.సోమవారం ఈ ప్రాంతంలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా లేకపోవడంతో మంగళ వారం కూడా ఇలాగే ఉంటుందని భావించిన రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకోడంకోసం వారపు సంతకు తీసుకు వచ్చారు. మంగళవారం తుఫాన్ ప్రభావం అధికమవడంతో రైతులకు దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది. మండలంలో 22 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా ఈదురు గాలుల తాకిడికి భీరం పంచాయతీ వి. కోడాపల్లి గ్రామం వద్ద భారీ వృక్షం రహదారికి అడ్డంగా పడిపోయింది. వృక్షం విద్యుత్ వైర్ ల పై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.రహదారికి అడ్డంగా పడిన చెట్టును స్థానికుల సహాయంతో జి మాడుగుల సీఐ రమేష్, ఎస్సై శ్రీనివాస్, లా అధ్వర్యంలో తొలగించి రాకపోకలకు మార్గం సుగమం చేశారు. ఈ తుఫాన్ వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని తహశీల్దార్ అప్పలస్వామి తెలిపారు.తుఫాన్ ప్రభావం తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# కోడూరులో వికాసిత భారత సంకల్ప యాత్ర



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** వికసిత భారత్ 2023 కార్యక్రమంలో భాగంగా కోడూరు గ్రామంలో జన జాతీయ గౌరవ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఎన్నో పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాయని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తమ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రజలందరూ కూడా ఈ యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆయా శాఖల అధికారులు ప్రజలతో మమేకమై వివరాలను వివరించాలని చెప్పారు. కేంద్ర అబ్జర్వర్ డాక్టర్ అనురాధ ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సేనాపతి లక్ష్మీ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, డిఎంహెచ్వో, ఎంపీడీవో, ఈఓపిఆర్డి, డాక్టర్లు, ఏపీవో, ఎసిడిపిఓ,వ్యవసాయ అధికారులు, అన్ని శాఖలు మండల అధికారులు, ప్రజలు, లబ్ధిదారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4 లక్షల 35వేల రూపాయిలు



**నాతవరం డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నర్సీపట్నం నియోజకవర్గం, నాతవరం మండలం .పట్నం కు చెందిన 1.సుర్ల రమణ ఏలేరు కాలువలో పడి ప్రమాదవశాత్తు చనిపోయినందున భార్య అయిన సుర్ల రమణమ్మ కు 2లక్షలు రూపాయిలు, 2. వేములూరి చిట్టిబాబు కరోనా తో చనిపోయినందున భార్య అయిన వేములూరి భారతి కు 2లక్షల రూపాయలు 3. నర్సీపట్నం మున్సిపాలిటీ కి చెందిన హాస్పిటల్ ఖర్చులు నిమ్మిత్తం సిరసపల్లి వరహాలు కు 35000 వేల రూపాయిలు ముగ్గురికి మొత్తం 4 లక్షల 35,000 రూపాయాలను చెక్కులను అందించిన గౌరవ శాసన సభ్యలు శ్రీ పెట్ల ఉమా శంకర గణేష్ పాల్గొన్నారు

# వరుస దొంగతనాలతో హడలిపోతున్న ప్రజలు

## - మీసేవ కేంద్రంలో 3 లక్షల 60 వేలు మాయం

## - కలిగొట్ల పైడితల్లమ్మ ఆలయంలో హుండీ ధ్వంసం



**దేవరాపల్లి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్ :** మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు హడలిపోతున్నారు. ఇటీవల కాలంలో పలు గ్రామాలలోని ఆలయాల వద్ద హుండీలు చోరీకి గురైన సంగతి తెలిసిందే . సోమవారం రాత్రి మండలంలోని కలిగొట్ల పైడితల్లి అమ్మవారి ఆలయంలో దొంగలు పడ్డారు . అయితే ఇక్కడ హుండీలో సొమ్మును దొంగలు దొంగలించలేకపోయారు.అదే రోజు రాత్రి నాగయ్యపేట పంచాయతీ శివారు సీతంపేట గ్రామంలో కొమినేని శ్రీరామమూర్తి మీసేవ, ఏపీజీవిబి బ్యాంక్ పాయింట్ కేంద్రంలో ఉన్న సొమ్ము దొంగలపాలయ్యింది.స్థానిక పోలీసులకు మంగళవారం శ్రీరామమూర్తి ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.ఈ విషయమై సిఐ ఎస్.తాతారావు, ఎస్ఐ డి. నాగేంద్ర దర్యాప్తు ప్రారంభించారు.ఈ మీసేవ కేంద్రంలో రూ.3 లక్షల 60 వేల రూపాయలు నగదు దొంగల పాలైనట్లు పోలీసులు వెల్లడించారు.ఈ దొంగతనాలపై లోతైన దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. క్లూస్ టీం, పోలీసులు మీసేవ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ, ఇటువంటి దొంగతనాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన కేసులతోపాటు, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వీడని వర్షం సంపంగి గెడ్డలో కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు



దుంబ్రిగుడ **డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో తుపాను ప్రభావంతో వర్షం నీడటం లేదు. రెండు రోజులుగా కురుస్తున్న వర్గాలతో గెడ్డలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దుంబ్రిగుడ, హుకుంపేట, అరకులోయ మండలాలకు అనుకుని ఉన్న గిరిజన గ్రామాల ప్రధాన రహదారిలోని కించునుండ సంపంగిగెడ్డ ఉద్ధ తిలో తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయింది. చాపరాయి, గోరాపూర్, కురిడి గెడ్డలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జాతీయ రహదారి చిత్తడిగా మారడంతో వాహనదారులు ఇక్కట్లకు ప్రయత్నిస్తున్నారు. వరి పంట కోతలు నిలిచిపోయాయి కళ్లల్లో వరి పంటను బార్సిన్లు వేసి గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు.

# తుఫాన్ ఎదుర్కొనేందుకు అందరికీ అవగాహన

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** తుఫాన్ సమయంలో ఏర్పడే ఇబ్బందులపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తుఫాను ముందస్తు జాగ్రత్తలపై జిల్లాలోని తాసిల్దారులు ఎంపీడీవోలు పోలీసు అధికారులతో వెబెక్స్ నిర్వహించారు. జిల్లాలో చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పాతబడిన, పటిష్టంగా లేని గృహాలను గుర్తించి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు పంపించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని శిబిరాలకు తరలించాలన్నారు. శిబిరాలలో తాగునీరు, ఆహారం, అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు అధికారులు జిల్లా యంత్రాంగానికి విపత్కర పరిస్థితుల్లో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, సిపిఓ జి.రామారావు అన్ని మండలాల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బాలరాజు మానవత్వం

## అనాధ మహిళకు అండగా నేనున్నానంటూ భరోసా



**కొయ్యూరు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** అనాధ మహిళకు అండగా నిలచి తన సేవాభావాన్ని సహృదయాన్ని మరోమారు రుజువు చేసుకున్నారు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం చిట్టెంపాడు గ్రామానికి చెందిన భీమవరపు తలుపులమ్మ అనే వృద్ధ అంద మహిళ నివాసం ఉంటున్న పూరిపాక నెల రోజుల క్రితం అగ్నికి ఆహుతి అయింది. దీంతో స్పందించిన స్థానికులు వైసిపి నేతలు తార్పలన్ వేసి తాత్కాలికంగా నీడ కల్పించారు. ఈ విషయాన్ని వైసిపి సీనియర్ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు దృష్టికి తీసుకెళ్లి ఆమె దీనస్థితిని వీడియో కాల్ రూపంలో చూపించారు. దీంతో చలించిన మాజీ మంత్రి స్పందించి వెనువెంటనే ఆ మహిళను ఆదుకునే విధంగా తన వంతు ఆర్థిక సాయం అందించారు. అలాగే బియ్యం నిత్యవసర సరుకులతో పాటు దుప్పట్లు చీర తదితర వస్తువులను అనుచరులతో ఆమెకు అందజేశారు. అలాగే ఆమె దీనస్థితిని స్థానిక పెద్దలు నేతల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారందరినీ సమాయత్తపరిచి సహాయ సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీంతో మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పలువురు వైసిపి నేతలు మాజీమంత్రి పిలుపుతో కళ్ళు కనబడని ఆ అనాధ మహిళకు సహాయ సహకారాలు అందజేశారు. విషయాన్ని తెలిపిన వెంటనే మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు స్పందించిన తీరును అభినందిస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సముద్ర తీర ప్రాంతాలను పరిశీలించిన అధికారులు.



పాయకరావుపేట **డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:**మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంగళవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు సముద్ర తీర ప్రాంతాలను పరిశీలించారు.మత్స్యకారులను వేటకు వెళ్లవద్దని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.అతి భారీ వర్షాలు పడితే ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను ముందుగానే పరిశీలించి చేపట్టవలసిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.పెంటకోట సైక్లోన్ షెల్టర్ను పరిశీలించారు.పాల్మన్ పేట,మాస హెబ్ పేట,సత్యవరం తదితర గ్రామాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె.నూకరాజు,పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు,ఆర్.ఐ త్రినాథ్, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తీరప్రాంత వాసులకు అండగా ఉండాలి



**యస్ రాయవరం,డిశంబర్ 5,మేజర్‌న్యూస్ :**మిచౌంగ్ తుఫాను కారణంగా తీరప్రాంత గ్రామాల వాసులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా అండగా ఉండాలని తుఫాను ప్రత్యేకాధికారి డిప్యూటి కలెక్టర్ మహేష్ తెలిపారు. మంగళవారం సాయంత్రం రేవుపోలవరం తీరప్రాంతాన్ని సందర్శించిన ఆయన అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితినైన ఎదుర్కొనే దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అందరూ సంసిద్ధులై ఉండాలన్నారు. ఈయన వెంట తహశీల్దారు విజయ్ కుమార్ , డిప్యూటీ తహశీల్దారు శ్యామ్ కుమార్,ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈ ఓ ఆర్ డి, పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, కొత్త రేవు పోలవరం గ్రామ సర్పంచ్ మల్లె లోవరాజు, ఆపద మిత్ర వాలంటీర్స్ చేపల రాజు, చోడిపల్లి వాసు పాల్గొన్నారు.

# తుఫాన్ ముంపు ప్రాంతాల్లో సిపిఎం బృందం పర్యటన



**యస్ రాయవరం,డిశంబర్ 5,మేజర్‌న్యూస్ :** మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేసారు. మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్ . రాయవరం ధర్మవరం అగ్రహారం పలు గ్రామాల్లో తుఫాన్ కారణంగా ముంపుకు గురైన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . అప్పలరాజు మాట్లాడుతూ ఆరు కాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాన్ రూపంలో వర్షాలు రావడంతో వరి పంటలు నేలమట్టంఅయ్యాయని, కొన్ని ప్రాంతాల్లో కుప్పలు తడిసి ముద్దాయన్నారు.జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి, ఈదురు గాలులకు వరి పంటతో ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ధాన్యం వర్షపునీటిలో తడిస్తే మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పండిరచిన పంట చేతికి వచ్చిన సమయంలో దెబ్బతింటుంటే ఏమీ చేయలేని పరిస్థితులలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అన్ని ప్రాంతాల్లో కరువుతో అల్లాడుతున్నారు. కొద్దో గొప్పో పండిన పంట చేతికి వచ్చిన దశలో వర్షం పడుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్ర మంలో పాలు సంఘం అధ్యక్షులు కె.బాబూరావు, మాజీ పాలు సంఘం అధ్యక్షులు ఎస్.గోవిందరావు,పి.శ్రీనువాసరావు,3 వ వార్డు మెంబరు బి.శివమణి, సిహెచ్ సంతోష్,ఎస్.రమణ తదితరులు పాల్గొన్నారు

# గామాల ప్రజలను తుపాను పట్ల అప్రమత్తం

## సైక్లో సెంట్రస్ కూడా ఏర్పాటు

యస్ రాయవరం **డిసెంబర్ 5 మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుపాన్ ప్రభావం అధికంగా ఉండటంతో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా స్పెషల్ ఆఫీసర్ డా"మహేష్ ఆధ్వర్యంలో మండల అధికారులు రేవుపోలవరం బంగారుపాలెం గ్రామాలలో ఉన్నటువంటి పూడి గుడిసెలను మట్టి ఇల్లులను పరిశీలించినట్టు యస్ ఐ ప్రసాదరావు తెలిపారు.మంగళవారం నాడు పరిశీలించిన గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు స్కూల్స్ మరియు వారికి సంబంధించిన బంధువుల వద్ద ఉంచడం జరిగిందన్నారు.భారీ వర్షాలు కారణంగా రెండు గ్రామాల ప్రజలను తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని చైతన్యపరిచారు.అదేవిధంగా సైక్లో సెంట్రస్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేసారు. అంతేకాకుండా ప్రతి అధికారి కూడా ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో రామచంద్ర మూర్తి, ఈ ఓ ఆర్ డి సత్యనారాయణ, ఇతర మండల అధికారులు, మెడికల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఈవీఎంల ఉపయోగంపై అవగాహన

పాతపట్నం మేజర్ న్యూస్: డిసెంబర్ 5:రానున్న ఎన్నికలు దృశ్య పాతపట్నం తహసిల్దార్ కార్యాలయంలో ఈ వి ఎం మరియు వివిపేట్లు ఉపయోగించే విధానంపై డి టి ప్రసాద్ రావు ప్రజలకు సిబ్బందికి వివరించారు. ఎన్నికల్లో



ఓటు వేసే సమయంలో పొరపాటు తడపాటు లేకుండా ఈ పద్ధతి ఉపయోగపడుతుందని డిటి ప్రసాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి

కొత్తూరు,డిశంబర్05(మేజర్న్యూస్) శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం మెట్టూరు లో విద్యుత్ షాక్‌తగిలి కోడిపాత్రుని ప్రశాంత్( 21) అనే



యువకుడుమృతి చెందాడు. మిచాంగ్ తుపాన్ కారణం విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది.దీనితో మారామత్తులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. చికిత్స కోసంకొత్తూరు ఆసుపత్రికి తరలించారు. ప్రశాంత్ చికిత్స పొందుతుండగా మృతి చెందాడు.పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.శవాన్ని పోస్ట్ మార్టం కోసం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు అయ్యప్ప మాలధారణ లో ఉన్నాడు. ప్రశాంత్ కుటుంబం పేద వారు కావడం తోచేతికి అందిన కొడుకు తుపాన్ కారణంగా అనంత లోకాలకు పోయాడని తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

# పిఎంజేపవై కార్డు పై అవగాహన

పాతపట్నం మేజర్ న్యూస్: డిసెంబర్ 5:నూతనముగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన కార్డు పై మంగళవారం అవగాహన కల్పించడం జరిగింది. మండల బూరగాం గ్రామం పంచాయితీ సచివాలయం వద్ద బైదలాపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఐ శ్రీధర్



ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. ఎన్ని రకాల రోగాలను ఏ విధముగా ఈ పిఎం జె ఎ వై కార్డును ఉపయోగించే పద్ధతి గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రికెట్ కిట్లు పంపిణీ

సంతబొమ్మాళి,డిసెంబర్5(మేజర్న్యూస్):మండల కేంద్రం సంతబొమ్మాళిలో ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రామ్ కు సంబంధించి క్రికెట్ కిట్లు ఎంపీడీవో ప్రేమలీల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ప్రతినిధి మేరుగ అప్పారావు చేతుల మీదుగా ఈ క్రికెట్ కిట్లు మండల పరిధిలోని అన్ని



సచివాలయాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక,సాధికార బస్సుయాత్రను

# విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

పాతపట్నం మేజర్ న్యూస్: డిసెంబర్ 5:సామాజిక సాధికార యాత్ర మూడవ విడత లో భాగంగా ఈనెల 29 వరకు మూడు ప్రాంతాల్లో 33 నియోజక వర్గాల్లో బస్సు యాత్ర చేపడుతున్నారు.... దీనిలో భాగంగా డిసెంబర్ 12 న పాతపట్నం, నియోజక వర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్ర చేపడు తున్నారని కావున పాతపట్నం నియోజకవర్గం 5 మండలాలకు సంబంధించిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,వివిధ హొదాలో ఉన్న పార్టీ నాయకులు డిసెంబర్ 12వ తేదీన జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## బీడు భూములు సాగుకు

# డిపి విధానంతో అద్భుతమైన ఫలితాలు

పాతపట్నం మేజర్ న్యూస్: డిసెంబర్ 5:బీడు భూములు సాగుకు డి పి విధానం అద్భుతంగా పనిచేస్తుందని ప్రకృతి విధాన మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ తెలిపారు. మండల గంగువాడ పంచాయతీ చెందిన రైతులకు మంగళవారం డి పి పద్ధతి ద్వారా బీడు భూములు సాగుచేసే విధానం గూర్చి వివరించారు. ఈ నూతన డి పి విధానంతో రైతులు సాగుకురాని బంజరా భూములు సైతం సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చున ని అన్నారు.ఈ డ్రోత్ ప్రోఫింగ్ విధానంలో నాలుగు అడుగులు ఎత్తు గల కర్రలను తీసుకుని,ఆ కర్రలు చుట్టూ మూడు అడుగులు ఉండేలా ఎత్తుకొని కర్ర చివరి భాగాన చుట్టూ ఒక్క అడుగు ఉండేలా గుంతలు మూడడుగుల ఉండేలా చూసుకోవాలని రైతులకు వివరించారు.వీటిలో నాలుగు రకాల విత్తనాలు నాటుకోవచ్చునని తెలిపారు. విత్తనాలను బీజామృతముతో వ్యక్తులు శుద్ధి చేయాలని సూచించారు.ఒకవైపు గోరుచిక్కుడు, మరోవైపు సజ్జలను ఇంకోవైపు అనుమలను నాలుగో వైపు అలసందలను, మధ్యలో కంది, ఆమదము వంటి పంటలను సాగు చేసుకోవచ్చు నని తెలిపారు. బీడు భూములు బాగు చేసే ఈ నూతన విధానాన్ని ప్రతి రైతు అవలంబించినట్లయితే అధిక ఆధారాలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరసింహమూర్తి, ధర్మారావు, మధుసూదనరావు, ప్రభావతి లు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి పలువురికి ఆదర్శం కావాలి

**-రక్తదానం చేసి ప్రాణాదాతలుగా నిలవాలి**

**-జాయింట్ కలెక్టర్ ఎం నవీన్**

శ్రీకాకుళం,డిసెంబర్05(మేజర్న్యూస్):రక్తదానం చేసి ప్రాణాదాతలుగా నిలవాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు.పాలకొండ ప్రశాంత్, శ్రీ ధర్మశాస్త్ర సన్నిధాన ట్రస్ట్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం యాక్సిస్ బ్యాంక్ రెండు అంతస్తులు, శ్రీకాకుళం నందు ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంయుక్త కలెక్టర్ శ్రీ ఎం నవీన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేసి పలువురికి ఆదర్శం కావాలిలన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రక్తం కూడా అధికంగా ఉందని రక్తానికి తగ్గ అవసరాలు కూడా పెరుగుతున్నందున్నారు. మనం సమకూర్చుకోలేని పరిస్థితి నుండి ప్రశాంత్ అన్ని రక్త దాన బ్యాంకులను సమన్వయం చేసుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషమని. 25 మార్లు రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమాన్ని నిర్వహణ



కర్త పాలకొండ ప్రశాంత్ మాట్లాడుతూ అందరు సహకారంతో ప్రతి సంవత్సరం స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎందరికో ప్రాణదానం చేస్తున్నామని ఇది ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం నందు 176 మంది స్వచ్ఛంద రక్తదానం చేసి ప్రాణాదాతలుగా నిలిచారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని బి మీనాక్షి, యువజన సర్వీస్ శాఖ సీఈవో బీవీ ప్రసాద్ రావు, ఏ ఎస్ పి విఠలేశ్వర రావు, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన రావు లెన్స్ క్లబ్ అధ్యక్షులు నటుకుల మోహన్, ఎస్ జోగినాయుడు, గేదెల ఇందిర ప్రసాద్ ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు, హారిక ప్రసాద్, రెడ్ క్రాస్ ప్రతినిధులు పెంకి చైతన్య కుమార్, కే సత్యనారాయణ, శ్రీ ధర్మశాస్త్ర సన్నిధానం ట్రస్ట్ చైర్మన్ బరాటం సంతోష్ కుమార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దాతలు అందరికీ కూడా మెమొంటో, ప్రశంస పత్రం మరియు గోల్డ్ ప్లేటెడ్ మెడల్ తో సత్కరించడం జరిగినది..

# ఉద్యోగులకు అందని జీతాలు

**-టీచర్ల పరిస్థితి మరింత దయనీయం**

**-ఎప్పుడు వస్తాయో తెలియని దుస్థితి**

నరసన్నపేట,డిసెంబరు5(మేజర్న్యూస్):ప్రభుత్వ ఉద్యోగుల జీతాల కష్టాలు ఈనెల కూడా కొనసాగుతున్నాయి. ప్రతినెలా వేతనాల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు సీఎఫ్ఎంఎస్ ద్వారా 31వతేదీ అర్ధరాత్రి నుంచే వారి బ్యాంకు అకౌంట్లలో జీతాలు పడుతుంటాయి. అలాంటిది ఇప్పుడు తమ జీతాల కోసం కళు కాయలు కాచేలా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది.వీరందరికీ ట్రెజరీ ద్వారా ప్రతినెలా వేతనాలు ఇస్తుంటారు. అలాంటిది గత పది నెలల నుంచి 1వతేదీన జీతాలు పడటం గగనంగా మారింది. అసలు ఒకటో తేదీని మర్చిపోయే పరిస్థితి ఏర్పడింది. కనీసం నాలుగైదు తేదీల్లో అయినా జీతాలు వస్తాయా అంటే అది కూడా లేదు. 1వతేదీ అయితే కనీసం ఒక్క శాఖ ఉద్యోగులకు కూడా జీతాలు పడలేదు. డిసెంబరు ప్రారంభమై ఐదు రోజులు గడుస్తున్నా అందని జీతాలు. మంగళవారం ఆర్‌బీఐ వద్ద ప్రభుత్వం బాండ్ల వేలం ద్వారా నగదు సమకూర్చుకున్న తర్వాతనే ఉద్యోగులకు జీతాలు పడే పరిస్థితి ఉందని సమాచారం. అప్పటివరకు వచ్చే పరిస్థితి ఉండదని కొందరు బహిరంగంగానే చెప్తున్నారు. కాగా ఉపాధ్యాయుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

# తుఫాన్‌తో రైతుక గుండెల్లో అలజడి...!

**-ఆందోళనలో అన్నదాతలు.**

**-కోసిన పంటకాపాడుకోలేక**

**-నూర్చిన ధాన్యం అమ్ముకోలేక**

**-పండిన పంట కోయలేక**

నరసన్నపేట,డిసెంబర్5(మేజర్న్యూస్):పండిన పంట చేతికొస్తుందో లేదన్న ఆవేదన, కోసిన పంట ఏమవుతుందో అనే రోధన, నూర్చిన



ధాన్యము కొంటారో కొనరో అన్న అయోమయం.ఎన్నో ప్రయాసలకు ఓర్చి నెలలు తరబడి కష్టపడి రాత్రనకా పగలనకా పండించిన పంట చేతికందే సమయంలో తుఫాన్ హెచ్చరికరైతుకు గుండె ఝల్లు అనిపించింది.చినుకు పడుతుంటే ఏమవుతుందో ఆవేదనవెంటాడుతుంది. పొలాల్లో కుప్పలు పెట్టి తడవకుండా ఉండేందుకు వేసినతరప గాలికి ఎగిరిపోతుంటే గజగజా వణికి పోతున్నారు. సాగునీరు అందక, పెట్టుబడి సాయం లేక ఎన్నో ప్రయాసలకు ఓర్చి పండి స్తున్న వరిపంటలు చేతికందుతున్న సమయంలో తుఫాన్ కారణంగా అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు.పండిస్తున్న పంటలు చేతికందే వరకూ నమ్మకం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలాలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పండిస్తున్న వరి పంటలు చేతికందే సమ యంలో అన్నదాతకు ఆందోళన తప్ప దంలేదు. బంగాళా ఖాతం లో ఏర్పడిన తుఫాను కారణం గా కోసిన వరి పంటలు అదరా బాదరాగా కుప్పలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అదే విధము గా తుఫాన్ కారణంగా నరసన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో కోతలకు సిద్ధంగా ఉన్న వరి పంటలను కోయలేని పరిస్థితి ఏర్పడింది. తుఫాను పూర్తిస్థా యిలో విడిచి పెడితే తప్ప వరి పంటలు కోయలే మని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకు పొలాల్లో వేసిన వరికుప్పలపై టార్పాలిన్ లను వేస్తున్నారు. ఇటీవల వరి నూర్పులు చేపట్టిన రైతులు ధాన్యమును ఆరబె ట్టిన



అనంతరం విక్రయించేందుకు సిద్ధం చేశారు. విక్రయిం చేందుకు ధాన్యం బస్తాలను సిద్ధం చేసిన తరుణంలో తుఫా న్ కారణంగా కల్లాల్లోనే నిల్వ చేసి టార్పాలిన్ లను కప్పడం జరిగిందని పలు గ్రామాల రైతు లు తెలిపారు. ఏది ఏమైన ప్పటికీ ఎన్నో వ్యయ ప్రయా సలకు ఓర్చిపంటలు పండిస్తు న్న రైతులకు పంట చేతికందే సమయంలో ఆందోళన తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తడిచిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలుచేయాలి

**మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.**

నరసన్నపేట,డిసెంబర్5(మేజర్న్యూస్): నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో రైతుల ఆవేదనపై తక్షణమే ప్రభుత్వం స్పందించాలని, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, మిల్లర్లు ఎటువంటి జాప్యం చేయకుండా ధాన్యాన్ని కొనుగోలుచేసేటట్లు రాతపూర్వక ఆదేశాలు ఇవ్వాలని, మౌఖిక ఆదేశాలు ఇవ్వడం వల్ల కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలుకేంద్రాలు ప్రారంభించక నేటికీ చేతికి అంది వచ్చిన పంటను బస్తాలలో నిల్వ చేసి రోడ్డులపై వేసి ఎదురుచూసి నిరీక్షిస్తూన్నా తరుణంలో మీచౌంగ్ తుఫాన్ వలన పంటకు నష్టం వాటిల్లుతుంది అనే భయంతో రైతులు భయభ్రాంతుల గురి అవుతున్నారు అని ఇటువంటి సమయంలో రైతంగానికి ఆదుకోవలసిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి మాట రూపేనా మౌలిక ఆదేశాలు



జరి చేస్తున్నారు తప్ప రైతులకు లాభం చేకూరేల ఎటువంటి ఆదేశాలు అధికారులకు ఇవ్వడం లేదని రైతులకు ఇటువంటి ఆదేశాలు వలన లాభం చేకూరదని ఇప్పటికైనా అధికారులకు, మరియు మిల్లర్లకు సరైన ఆదేశాలు జరి చేసి తక్షణమే రైతులకు ఆదుకోవాలి రమణమూర్తి అన్నారు.

# గ్రామ సచివాలయాల ద్వారా సుపరిపాలన

**-ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు**

**-నిర్దిష్టమైన విజన్ గల నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి**

**-ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే సీఎం లక్ష్యం**

**-ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

ఆముదాలవలస,బూర్జ,డిసెంబర్5(మేజర్న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన గ్రామ సచివాలయ వ్యవస్థ పరిపాలనలో ప్రజానీకానికి చేదోడు వాదోడుగా నిలిచిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.ఈ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులో లభిస్తున్నాయన్నారు మంగళవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్పీకర్ తమ్మినేని హాజరయ్యారు. అన్నం పేట గ్రామంలో 25 లక్షల రూపాయల అంచనాలతో నిర్మించ తలపెట్టిన రక్షిత మంచినీటి పథకానికి స్పీకర్ శంకుస్థాపన చేశారు. 40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాల సముదాయాన్ని ప్రారంభించారు. తొమ్మిది లక్షల నిధులతో జగనన్న కాలనీలో ఐదు మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేశారు ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నియోజక



వర్గంలో ప్రతి గ్రామం సర్వాంగ సుందరంగా రూపు దిద్దించడమే తన అభిమతన్నారు. బూర్జ మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశు ద్ధితో కృషి చేశానన్నారు. రక్షిత మంచినీటి పథకం ద్వారా సురక్షితమైన జనం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందన్నారు. దీనివలన నీటి ద్వారా వచ్చే వ్యాధులకు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయన్నారు. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఖరీఫ్, రబీ సీజన్లో రైతులకు మేలైన సాగుకు రైతు భరోసా కేంద్రాలు సాయంగా నిలుస్తున్నాయన్నారు. పంటకు మెరుగైన మద్దతు ధర కూడా ఆర్బికేల ద్వారా దక్కుతున్నాయన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులు కొత్త రూపును సింగారించుకుంటున్నాయన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వెల్నెస్ సెంటర్ల ద్వారా ప్రాథమిక వైద్యం ప్రజలకు అందుబాటులో లభిస్తుంద న్నారు.ఒక ప్రత్యేక ఉన్న నాయకుడిగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అభివర్ణించారు.

# సంక్షేమ పాలన సిఎం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యం-ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం మేజర్ న్యూస్: డిసెంబర్ 5:సంక్షేమ పాలన సిఎం జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సీఎం జగన్ అధికారం చేపట్టిన తరువాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారని మొట్ట మొదట 50 ఇళ్లకు గ్రామ వార్డు వాలంటీర్లను ఒకరిని నియమించి గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల వద్దకు సూపరి పరిపాలన వచ్చిం దన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రజల కష్టాలను తెలుసు కొని గడపగడపకు కార్యక్రమం ద్వారా వాటిని పరిష్కరించటం జరుగుతుందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా తయారు చేశారని అలాగే నాడు నేడు ద్వారా ప్రభుత్వ, ఆస్పత్రులను కార్పొరేట్ హాస్పటల్ ఆస్పత్రికి ధీటుగా తయారుచేసి అత్యాధునికమైన యంత్రాలను డాక్టర్లను సమకూర్చారని అన్నారు అంగన్వాడీ కేంద్రాలను నాడు-నేడు కార్యక్రమం ద్వారా సరికొత్తగా తీర్చిదిద్దారన్నారు.పరిపాలనా వికేంద్రీకరణ 26 జిల్లాలను ఏర్పాటు చేసి సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన మరియు సేవలు అందించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాంఘిక భద్రత ద్వారా ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించే క్రమంలో పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ఆర్థిక సాయం, ఆరోగ్య సంరక్షణ ద్వారా పేదలకు సహాయం సంతృప్త విధానంలో సంక్షేమం ద్వారా కులం, మతం, ప్రాంతం, లంచం, వివక్షకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ప్రయోజనాలుమెరుగైన సేవలు అందించడం,సంక్షేమం అందించడంలో మధ్యవర్తులు,అవినీతి వంటివి తొలిగించి వాలంటీర్లు, డీబీటీ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకే సేవల పంపిణీ సామాజిక న్యాయం ద్వారా సామాజిక న్యాయం కేవలం నినాదం కాదు.. అది అమలు చేయాల్సిన విధానం. అందుకే సుపరిపాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట అలాగే మహిళా



సాధికారత ద్వారా ప్రతి కుటుంబ సాధికారతకు అత్యంత ప్రాముఖ్యత,వైఎస్సార్ చేయూత, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ, సున్నా వడ్డీ రుణాలు, వైఎస్సార్ చేయూత, దిశ యాప్ ద్వారా మహిళలకు ఎంతో భరోసాను కల్పించారన్నారు. జగనన్న కాలనీ లే అవుట్లతో కొత్త గ్రామాలు పుట్టుకొస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మరిన్ని రోగాలకు వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య ఆసరా, రైతు భరోసా, బీమా వంటి పథకాలతో రైతులను ఆదుకున్నది సీఎం జగన్ ఒక్కరే అని అన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ జగనన్నను మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకుల మాయమాటలు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు.



# తీర ప్రాంతంలో కలెక్టర్ పర్యటన.

శ్రీకాకుళం,డిసెంబర్5(మేజర్న్యూస్):తుఫాన్ నేపథ్యంలో తీర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు.మంగళవారం ఎచెర్ల మండలం తీర ప్రాంతమైన బుడగట్లపాలెంలో మీచౌంగ్ తుఫాను దృశ్య చేపడుతున్న ముందస్తు చర్యలు పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడుతూ, సముద్రంలో వేటకు ఎవరు



వెళ్లరాదని,సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, పర్యటనలో ఆర్డిఓ సి హెచ్ రంగయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# దేశవానిపేట వద్ద స్పీడ్ బ్రేకర్ వేయరూ..

**వార్డు సభ్యులు గొలివి రామారావు వినతి**

నరసన్నపేట,డిసెంబర్5(మేజర్న్యూస్):నరసన్నపేట పట్టణంలోని దేశవాని పేట జంక్షన్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నావని అధికారులు స్పందించి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్స్ వేయాలని అధికారులకు నాయకులకు వార్డు సభ్యులు గొలివి రామారావు విజ్ఞప్తి చేశారు. దేశవానిపేట పరిసర ప్రాంతాలలో, ఒక ప్రాథమిక ఉన్నత పాఠశాల,



విద్యార్థుల వసతి గృహము ఉన్నందున విద్యార్థులు ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేయడం జరుగుతుందని, వాహనదారులు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల అనేక ప్రమాదాలు ఈ ప్రాంతంలో సంభవిస్తున్నాయని గొలివి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## పాడి పశువుల పెంపకంలో

# సరికొత్త విధానం ద్వారా పాల ఉత్పత్తి పెంచవచ్చు

పాతపట్నం మేజర్ న్యూస్: డిసెంబర్ 5:పాడి పశువుల యాజమాన్యంలో సరికొత్త పద్ధతులు అవలంబించుకొని తద్వారా పాల ఉత్పత్తి పెంచుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు తెలిపారు. మండలంలో సీది గ్రామంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన శాస్త్రీయ పద్ధతులు ఎప్పటికప్పుడు పశు వైద్యాధికారుల ద్వారా తెలుసుకొని తద్వారా పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని



అభిప్రాయపడ్డారు.దీంతోపాటుపశువుల పోషణ ,కృత్రిమ గర్భధారణ, పశు గ్రాసాల ప్రాముఖ్యత, దూడల పోషణలో యాజమాన్య పద్ధతులు, వ్యాధి నిరోధక టీకాలు మొదలగు అంశాల గురించి రైతులకు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పశుసంవర్ధక శాఖ పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు అడిగిన ప్రశ్నలన్నిటికీ విపులంగా సమాధానాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ గునాలమ్మ, పశు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలోనే

# అసైన్డ్ భూములకు సంపూర్ణ హక్కు

**భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ వెల్లడి**

పూసపాటిరేగ:రాష్ట్రంలో రైతులకు మేలు చేకూర్చే విధంగా అసైన్డ్ భూములకు వారికి సంపూర్ణ హక్కులను కల్పించే విధంగా భూ హక్కు పత్రాలను జగన్ ప్రభుత్వంలోనే సాధ్యమైందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలానికి సంబంధించిన అసైన్డ్ భూములు ఉన్నవారికి సంపూర్ణ భూహక్కు పత్రాలను ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడు చేతులమీదుగా మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అనేక కార్యక్రమాలను నిర్వహించి రైతు ప్రభుత్వంగా మన్నలను పొందిందని ఎమ్మెల్యే అప్పలనాయుడు జగన్ ప్రభుత్వ సేవలను గుర్తు చేశారు. రైతులు పండించే పంటలకు సకాలంలో ఎరువులతో పాటు విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు పెట్టుబడి సాయం కింద నిధులను కూడా అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్న ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారితనం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల కోసం ఇన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదిస్తే రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, తాసిల్దార్ భాస్కరరావు, ఉప తాసిల్దారు లావణ్య, మండల ఉపాధ్యక్షులు రమేష్, చంటి రాజు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, ఎంపీడీవో రాధిక, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ఆధునీకరణ పనులు చేపట్టండి

### - జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం డిసెంబర్ 5 మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జోన్-4 నందు గల జివిఎంసి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ఆధునీకరణ పనులు ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నాల్గవ జోన్ పరిధిలోని జివిఎంసి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో గల ప్రపథమ స్టేడియం ఇందిరా ప్రియదర్శిని స్టేడియమని, నగరంలో గల ప్రజలకు, క్రీడాకారులకు, క్రీడాభిమానులకు ఈ స్టేడియం ఎంతో ఉపయోగపడుతూ ఉందని, దీనిని ఆధునీకరణతో మరింత అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. స్టేడియం నందు పలుచోట్ల మరమ్మతులు ఉన్నందున వాటి పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్యాలరీ మరమ్మత్తులను, స్టెయిర్ కేస్, ఫ్లోరింగు పనులు, గ్యాలరీలను అందమైన పెయింటింగ్ లతో, కామెంట్రీ బ్లాక్ మరమ్మత్తుల పనులు పూర్తి చేయాలని, అవసరమైనచోట చైన్ లింక్ మెస్ ఏర్పాటు చేయాలని, స్టేడియం లో ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు చేయాలని, స్టేడియం అంతా మంచి ల్యాండ్ స్కేప్ తో, పచ్చదనం నిండి ఉండేలా అందమైన మొక్కలు నాటాలని, 05 సంవత్సరాలకు స్టేడియం కార్యకలాపాలు మరియు నిర్వహణ పనులు చేపట్టుట కొరకు అంచనాలు తయారు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణరాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరావును కమిషనర్ ఆదేశిస్తూ, క్రీడాకారులకు స్ఫూర్తిని కలిగించేలా స్టేడియంను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు దీటుగా అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. స్టేడియం నందు 24 గంటలు సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ శివప్రసాద్ ను కమీషనరు ఆదేశించారు. అనంతరం జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తుఫాన్ వలన వర్షాలు పడుతున్నందున, రోడ్డు పైకి వ్యర్ధాలు వస్తున్నందున, ఆ వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అలాగే రోడ్లపై మొక్కలు, చెట్లు ఏవైనా పడి ఉన్నట్లయితే వెంటనే తొలగించాలని ఆదేశించారు. తుఫాను వలన వర్షాలు అధికంగా పడుతున్నందున అధికారులు కాలువలలో పూడికలు, అడ్డంకులు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు వ్యర్ధాలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీరు సంతోషి, శేఖర్ బాబు, ఎసిపి వినయ ప్రసాద్, ఎ.ఎం.ఒ.హెచ్. రాజేష్ పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమీషనర్ కలిసిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ జీవీఎంసీ కమీషనర్ శ్రీ సీఎం సాయి కాంత్ వర్మ మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గం పరిధిలో పెండింగ్ లో వర్క్స్ త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.ఇందులో భాగంగా...36వార్డ్ రంగిరీజు వీధి ఏరియాలో జీవీఎంసీ ఫండ్స్ తో ఇసుక కొండ (సాండ్ హిల్స్) శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయ స్థలంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను సకాలంలో పూర్తి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభస్వామి దీపోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన ఎ.సి.పి.శివరామిరెడ్డి



పద్మనాభం, డిసెంబర్ 5 మేజర్ న్యూస్: పద్మనాభం పుణ్యక్షేత్రంలో ఈనెల 12 వతేదీన జరగనున్న అనంత పద్మనాభస్వామి కొండ మెట్ల కోటి దీపోత్సవంకి సంబందంచి ఏర్పాట్లును మంగళవారం ఎ.సి.పి.శివరామిరెడ్డి పరిశీలించారు. ఈ మేరకు ముఖ్యంగా దీపోత్సవం మొదలయ్యే కొండ మొదటి పావంచా వద్ద భక్తుల రద్దీ ప్రాంతాన్ని ఆయన పరిశీలించి స్థానిక పోలీసులకు పలు సూచినలు ఇచ్చారు. అలాగే కుంతీమాధవస్వామి ఆలయ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.కె.సన్యాసినాయుడు,పోలీసులు పాల్గొన్నారు.

## సెలవు ప్రకటించిన విద్యా సంస్థలు

### 24గంటలూ అందుబాట్లో కంట్రోల్ రూం

### రెవెన్యూ సిబ్బందితో సమీక్షించిన కలెక్టర్

విశాఖపట్నం, డిసెంబర్ 5: మిచాంగ్ తుపాను ప్రభావం విశాఖలోనూ తీవ్ర ప్రభావం చూపి ంచింది. సోమవారం పలుచోట్ల వర్షం కురిసినప్పటికీ అర్ధరాత్రికి కాస్త విరామమిచ్చింది. అయితే మంగళ వారం ఉదయం నుంచి మాత్రం దంచికొట్టింది. మధ్యమధ్యలో కాస్త ఆగుతున్నా ఒకేసారి భారీ వర్షాల స్థాయిలో పడింది. దీంతో జనం రోడ్లమీదకు రాలేకపోయారు. వర్షపునీటితో రోడ్లన్నీ నిండిపోయాయి. పిల్లలకు సెలవులివ్వడంతో ఇళ్లకే పరిమితమైపోయారు. కూలీలకు ఉపాధి పోయింది. రైతులకు కన్నీరే మిగిలింది. అయితే మంగళవారం సాయంత్రానికి తుపాను బాపట్ల తీరంలో తీరం దాటనుందనే వార్తలొస్తుండడంతో విశాఖ జిల్లా యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 24గంటలూ పని చేసేలా కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.

## అంగ రంగ వైభవంగా ఉపేంద్ర గాడి అడ్డా సక్సెస్ మీట్



విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్: ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ పతాకం పై నిర్మాత కంచర్ల అచ్యుత రావు నిర్మించిన ఉపేంద్ర గాడి అడ్డా సినిమా సక్సెస్ మీట్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా జరిగింది. ఈ సినిమా ఈనెల ఒకటో తేదీన విడుదల అయిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలు, నేరాలు పట్ల యువత అప్రమత్తంగా వుండాలి అన్న సందేశంతో చిత్రం రూపుదిద్దుకుంది. ముందుగా నిర్మాత అచ్యుత రావు, హీరో ఉపేంద్ర, సుబ్బ లక్ష్మి, సునీత, హీరోయిన్ సావిత్రి కృష్ణ, నటుడు మురళీధర్ గౌడ్ తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరంహీరో ఉపేంద్ర మాట్లాడుతూ, అందరి సహకారం తో ఒకేసారి ఐదు సినిమాలలో నటిస్తున్నాను అన్నారు. మొదటి సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది అని సంతోషం వ్యక్తం చేశారు. తండ్రి తో కలిసి నటించడం ఆనందంగా ఉందని, పాత్రలో లీనం అవుతూ ఇద్దరం నటించామని అన్నారు. సినిమా ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. తరువాత సినిమాలకు మొదటి సినిమా స్ఫూర్తి గా నిలిచింది అన్నారు. దర్శకుడు కథ చెప్పినవిధంగా అద్భుతంగా తీశారు అని కొనియాడారు. నిర్మాత ఎంతగానో ప్రోత్సహించారు అని గుర్తు చేశారు. నిర్మాతే తనకు అన్ని విషయాలలో స్ఫూర్తి అన్నారు. నిర్మాత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, మొదటి సినిమాతో విజయం సాధించిన హీరో ఉపేంద్ర కు శు భాకాంక్షలు తెలిపారు. విశాఖ లో కూడా అతి త్వరలోనే విజయోత్సవాలు చేస్తాము.హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక చేసాము అని ఇప్పుడు విజయోత్సవం చేస్తున్నాము అన్నారు. ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ కి ముందు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు . ఉపేంద్ర ను కంచర్ల సినిమా ద్వారా యాద్ కుమార్ దర్శకుడు చిత్ర పరిశ్రమ పరిచయం చేశారు అన్నారు. దర్శకుడు విజయ్ ఐ పి సి 369 కి దర్శకత్వం వహిస్తున్నారనిఇంకో చిత్రం అనగనగా కథలో కూడా షూటింగ్ దశలో వుందన్నారు.. తమఇంటి పేరు తో తీస్తున్న కంచర్ల సినిమా అని తన తాతయ్య భూ దానం చేశారు అని గొప్ప కంటెంట్ కథాంశం తో కంచర్ల సినిమా తీస్తున్నాము అని ఆ చిత్రం విడుదల కి సిద్ధంగా ఉందని త్వరలోనే విడుదల చేస్తామని. ఇది నవరసాల సినిమా అని అచ్యుతరావు పేర్కొన్నారు..ఇకపోతే మరో సినిమా ఐ పీ సి 369 క్రైమ్ థ్రిల్లర్ సినిమా అన్నారు. చాలా బాగా వచ్చింది అని ఇది పక్క సూపర్ డుపర్ హిట్ అవుతుంది పూర్తి విశ్వాసం తో ఉన్నామన్నారు....పల్లెటూరి వాతావరణం కథనం తో అనగనగా కథలో సినిమా తీస్తున్నాం అన్నారు. సినిమా విడుదలకు ఎంతో కష్టం తప్పదు అన్నారు. మొదటి చిత్ర యూనిట్ సభ్యులు అందరూ శ్రమించి సినిమా విడుదల కు ఎంతగానో సహకారం అందించారు అని గుర్తు చేశారు. తమ బ్యానర్ మీద ప్రతి నెలా ఒక సినిమా విడుదల చేయాలన్న ధ్యేయంతో ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ బ్యానర్ స్థాపించాను అన్నారు. దేవుడు, ప్రేక్షకుల ఆశీస్సులుతో మొదటి సినిమా విజయ వంతం అయ్యింది అన్నారు. హీరో తండ్రిగా గర్వపడుతున్నాను అని పేర్కొన్నారు. మిగిలిన నాలుగు చిత్రాలు కూడా ఫిబ్రవరి కల్లా పూర్తి చేస్తాము అన్నారు. ఇక ఆరో చిత్రం 1920 భీముని పట్నం అనే పేరుతో మంచి చిత్రాన్ని తీస్తున్నామని ఈ చిత్రానికిఇళయ రాజా సంగీతం అందించడం విశేషం అన్నారు. జాతీయ అవార్డు దర్శకుడు నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్నారు అన్నారు. చిత్ర కథ ఇళయరాజా కి ఎంతగానో నచ్చింది అన్నారు. మరో మూడు సినిమాల కథా చర్చలు కూడా నడుస్తున్నాయి అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా 11 సినిమాలు విడుదల చేస్తాము అన్నారు.తదుపరి చిత్రాల్లో బ్రహ్మానందం,ప్రకాశ్ రాజ్, మురళి మోహన్ వంటి సీనియర్ గొప్ప నటులతో తమ తదుపరి చిత్రాలు ఉంటాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు ఉపేంద్రగాడి చిత్రానికి నాలుగో పాట హైలైట్ అయ్యింది అని సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం 150 థియేటర్స్ లో సినిమా విడుదల చేశాను అన్నారు. కొత్త నిర్మాతలు ,హీరోల సినిమాలకు ప్రోత్సాహం ఇచ్చేలా నిర్మాతల మండలి కృషి చేయాలి అని కోరారు. రీల్ హీరో ఉపేంద్ర ఇప్పుడు రియల్ హీరో అయ్యాడు అన్నారు. హీరోయిన్ సావిత్రి కృష్ణ, హీరో తల్లి దండ్రుల పాత్రధారులు మురళి, ప్రభావతి బాగా నటించారు అని కొనియాడారు. కంటెంట్ వున్న సినిమాలే తీస్తాం అన్నారు. సినిమా లాభాల ఆదాయం సేవా కార్యక్రమాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. తమిళ, కన్నడం, మలయాళం భాషల్లో కూడా డిసెంబర్ లో విడుదల చేస్తాము అన్నారు. వాసవి సంస్థ హిందీ హక్కుల కోసం అడిగారు అని సంతోషం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా చెడు ఎలా జరుగుతుంది దానికి విరుగుడు కూడా దర్శకుడు బాగా చెప్పారు అని వివరించారు. పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద వుంది అని స్పష్టం చేశారు. అనంతరం కంచర్ల సినిమా సంక్రాంతి కి విడుదల అవుతుంది అని ప్రకటించారు. నటుడు మురళీ దర్ గౌడ్ మాట్లాడుతూ, తనకు అనతి కాలంలో పేరు ప్రఖ్యాతులు రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. హీరో ఉపేంద్ర ఒకేసారి ఆరు సినిమాలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర రచయిత , డైరెక్టర్ ఆర్యన్ సుభాన్ ఎస్ కే,సంగీత దర్శకుడు రాము ,ఫోటోగ్రఫీ రవీంద్రఫైట్ మాస్టర్ కృష్ణ తేజ, సాయి రోషిని తదితరులు పాల్గొన్నారు. వీరిని నిర్మాత జ్ఞాపికలతో సత్కరించారు.కాగా, మార్చి 8 న ఐ పి సి 369 విడుదల అవుతుందని నిర్మాత ప్రకటించారు

## యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున ఆదేశాలు



**విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్డిఓలు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు,బిఎల్ఓలు, ఎంపిడిఓలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 17, 18 ఏళ్ళు నిండిన యువతకు అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 ఏళ్ళు నిండిన వారితో పాటు 2024 జనవరి నాటికి 18 ఏళ్ళు నిండబోయే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆయా కళాశాలల్లో అవగాహన సదస్సులను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సంబంధిత పోలింగు బూత్ లు, బిఎల్ఓలు తదితర సమాచారాన్ని ఆయా కళాశాలలకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రానున్న మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఓటరు నమోదు పట్ల ఆయా కళాశాలల్లో నిర్వహించే తరగతుల్లో అవగాహన కల్పించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటరు నమోదు కార్యక్రమం ఫిజికల్ గాను, ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, ఫిజికల్ గా నమోదుచేసుకోలేని వారు ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. కావున 18ఏళ్ళు నిండిన యువతతో పాటు నిండబోయే యువతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఓటరుగా నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపిడిఓలు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బిఎల్ఓలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు

## 5వ జోన్‌లో బహిరంగ వేలము

విశాఖపట్నం, డిసెంబరు5, మేజర్‌న్యూస్:మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలో గల కొత్త వార్డు నెం 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది.22-12-2023, ఉదయం 11.00 లకు 5 వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు వారిగా బహిరంగ వేలము నిర్వహించ బడునని జోనల్ కమీషనరు ఆర్.జి.వి కృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వార్డు నెం. 60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.,8,15,41,46, 48,52,55,56,57 మరియు 58, సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.3,9,13 %ు% 14, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1 %ు%2, వార్డు నెం 41 ములగాడ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.2 %ు% 4, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.01 %ు% 02 లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు కళ్యాణ మండపాలు వార్డు నెం 51 (కొత్త వార్డు ) లోని మాధవ స్వామి కళ్యాణ మండపం మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్స్ హాకర్ మండలం, పల్లివీది రోడ్ సైడ్ మార్కెట్, జనతా కాలనీ (బుధవారం) వారం మార్కెట్, కంచరపాలెం రోడ్ సైడ్ మార్కెట్, తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగును. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొన వలసిందిగా తెలియజేయడమైనదని జోనల్ కమీషనరు తెలిపారు. ధరావత్తు మొత్తం డి డి రూపం లో మాత్రమే తీసుకోనబడును. ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబందిత కుల ధ్రువికరణ పత్రం తహసిల్దార్ జారిచేసినది సమర్పించవలెను. వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆదార్, పాన్ కార్డు సమర్పించవలెను. తదుపరి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం మరియు కార్యాలయము పని దినములలో పర్య వేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమీషనరు తెలిపారు.

## వర్షంలోనూ ఎమ్మెల్యే వాసుపల్లి నిర్వహించిన ప్రజాదర్బార్

### లక్ష్మీటాకీస్ బస్ స్టాప్ దగ్గరలో ఎమ్మెల్యే వాసుపల్లి నిర్వహించిన ప్రజాదర్బార్ కి విశేష ఆదరణ



విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.నేడు విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 39 వార్డ్ లక్ష్మీటాకీస్ బస్ స్టాప్ దగ్గర లో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు గౌ"శ్రీ"వాసుపల్లి గణేష్ కుమార్ గారు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజాదర్బార్ లో అనేక మంది ప్రజలు విచ్చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్ కి ప్రజలు విశేష ఆదరణ లభిస్తోంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రజా దర్బార్ వంటి కార్యక్రమాలతో ప్రజా సమస్యలు పరిష్కరించడం పట్ల ప్రజా దర్బారు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.(1) గత రెండు సంవత్సరాలక్రితం 39వార్డ్ ఫెర్రీ రోడ్ పెద్ద కాలువలో తుఫాను సమయంలో మునిగిపోయి చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి జీవీఎంసీ లో జాబ్ %ు% ఆర్ధిక సహాయం చేయాలని కోరిన వెంటనే జీవీఎంసీ కమీషనర్ గారితో మాట్లాడటం జరిగింది.2) అంగన్వాడీ టీచర్స్, ఆయా, ఆశా వర్కర్స్, సచివాలయం మహిళా వాలంటీర్స్, జీవీఎంసీ ఆర్పీ లు, నిరుద్యోగ యువతులకు కుట్టు మెషిన్స్ ఉచితంగా కావాలని కోరిన వెంటనే తన సొంత నిధులతో అందజేస్తానని హామీ ఇచ్చారు.3) ప్రజలు ఇల్లు స్థలాలు హామీ పత్రాలు ఇచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఇళ్ల స్థలాల రానివారికోసం కార్యకర్తలు ఇళ్ల స్థలాల కోసం జిల్లా కలెక్టర్ గారిని మంజూరు చేయాలని కోరారు.4) అనారోగ్యం తో బాధపడుతున్న కొంతమంది ఆర్ధిక సహాయం చేయాలనీ కోరారు.5) పెన్షన్స్ కొరకు,6) పాడైన రోడ్లు, కాలువలు పునఃనిర్మాణం కొరకు, పునరుద్ధరణ కొరకు వినతి పత్రాలు సమర్పించారు.ఆయా సమస్యలు పరిష్కరించడంపై అధికారులతో వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడారు.కార్యకర్త పిల్లలకు ప్రైవేట్ స్కూల్ లో కొంతమంది నిరుపేదలకు ఎటువంటి ఫీజు లేకుండా, మరి కొంతమందికి ఫీజు లో రాయితే కల్పించి చదివిస్తున్నందుకు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు %ాఖమీ% చైర్మన్ కొల్లి సింహాచలం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, వైస్సార్సీపీ స్టేట్ నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు, సీనియర్ నాయకులు బాబ్జి, సలీం, రామరాజు, సూరాడ రాజు, చింతకాయల వాసు మరియు సచివాలయం కన్వినర్స్, గృహశారదులు తదితరులు హాజరయ్యారు

# నగరంలో కుండపోత వర్షం








## ఇంటింటి కులాయిలు సరే ఈ రోడ్లు మాట ఏమిటి

### టిడిపి నాయకులు ఆరోపన



**మునగపాక, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** నాగులపల్లి పంచాయతీ పరిధిలో జలజీవన్ మిషన్ ఏర్పాటు కోసం శుభ్రంగా ఉన్న రోడ్లను తవ్వేసి వదిలేశారు. ఇప్పుడు వర్షం కూడా తోడవడంతో ఈ ప్రాంతమంతా గోతులు మయంగా తయారయింది. పైప్ లైన్లు ఏర్పాటు చేసినప్పుడు తవ్విన రోడ్డును తిరిగి శుభ్రం చేసే బాధ్యత పంచాయితీకి గాని అధికారులకు కానీ లేదా అని మండల టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాగులపల్లి ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజులు ప్రశ్నించారు. తవ్వేసిన సిసి రోడ్లను బాగు చేయించాలి లేనిపక్షంలో స్పందనలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయం నాగులపల్లి లో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు దొడ్డి ప్రకాష్ రాపేటి లక్ష్మీ శ్రీనివాస్, టిడిపి నాయకులు నాగు, రాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుకు నేలకొరిగిన వరి పైరు



**రావికమతం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** తుఫానుకు మండలంలో వివిధ గ్రామాల్లో 23 హెక్టార్లు లలో వరి పైరు నేలకొరింగిదని వ్యవసాయ అధికారిణి రూప తెలిపారు తుఫాన్ కు వీచిన ఇదురుగాలులకు గుడ్డిప గుడివాడ కొమిర తదితర గ్రామాల్లో వరి పైరు నేలకొరిగిందన్నారు. దీనిపై నుంచి వర్షపు నీరు పారడం వలన పైరుకు నష్టం కలిగిందని ఆమె తెలిపారు వర్షాలు తెరిపి ఇచ్చిన యెడల ఈ పైరు ను కాపాడుకోగలమన్నారు వర్షాలు కొనసాగిన యెడల ధాన్యం మొలకెత్తకుండా ఎకరానికి 20 కిలోల ఉప్పు ద్రావణం జల్లు కోవాలని తెలిపారు అవకాశం ఉన్న దగ్గర గట్లు నరికి పైరు పై చేరిన నీరును కాలువ లు లోకి పంపాలని వివరించారు మంగళవారం సాయంత్రం వరకు మండలంలో 53 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిదైనా కారణంగా వరి పైరుకు నష్టం కలిగిందని నివేదికను ప్రభుత్వానికి పంపమన్నారు.

## తుఫాన కారణంగా అప్రమత్త మైన విద్యుత్ శాఖ అధికారులు

### - పలు గ్రామాల్లో పర్యటించిన ఏఈ శంకర్రావు
### - విద్యుత్ స్తంభాలను సిద్ధంగా ఉంచిన అధికారులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీ గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ శాఖకు సంబంధించి అప్రమత్తంగా ఉన్నామని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ శంకర్రావు తెలిపారు. తుపాన్ కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగళవారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా గాలులు వీచే అవకా శం ఉన్నందున ఏ గ్రామం లోనైనా విద్యుత్ స్తంభాలు, విరిగిన వైర్లు తెగిన తక్షణమే సమాచారం అందించాలని సమాచారం అందించడం తోపాటు అప్రమత్తంగా ఉండా లనిఇప్ప టికే గ్రామ స్థాయి విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశామన్నారు. తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసర మైన చర్యలు చేపడుతు న్నామన్నారు. విద్యుత్తు స్తంభా లను సిద్ధంగా ఉంచామన్నారు. అదేవిధంగా ఏ గ్రామంలోనైనా విద్యుత్ వైర్లు తెగితే తక్షణమే సమాచారం అందించాలని ఏఈ శంకర్రావు కోరారు.

## భూ సర్వే ను సద్వినియోగం చేసుకోండి

### - తాసిల్దార్ పి.సరోజినీ



**మెలియాపుట్టి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** భూ సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పీ సరోజినీ అన్నారు. మండలంలోని అచ్చనాపురం లో శాశ్వత భూహక్కు భూ సర్వేను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర భూ సర్వే అవకాసం కల్పించిందని దీనివల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. దీనివల్ల గతంలో సాగు చేసి సాగు పత్రాలు లేని వారికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వైకుంఠరావు సర్వేయర్ చలపతిరావు సర్పంచ్ ప్రతినిధి బెజ్జిపల్లి కూర్మారావు వి ఆర్ ఓ అప్పలనాయుడు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## 13 అడుగుల కొండ చిలువ హతం



**గొలుగొండ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం పాతకృష్ణదేవిపేట గ్రామస్థులు 13 అడుగుల కొండ చిలువను హతమార్చారు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలో గల మామిడి తోటలో ఏర్పాటు చేసిన వలకు కొండ చిలువ చిక్కింది. దీన్ని గమనించిన రైతులు దాన్ని కొట్టి చంపారు.

## జోగుంపేటలో కూలిన పెంకిటిల్లు పై కప్పు



**గొలుగొండ, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** తుపాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు గొలుగొండ మండలం జోగుంపేట పంచాయతీ ఎస్సీ కాలనీలో పెంకిటిల్లు పై కప్పు కూలిపోయింది. ఇంటి యాజమాని అయిన కేలింగి దేముడు అప్రమత్తంగా ఉండడం వల్ల పెను ప్రమాదం తప్పింది. అధికారులు పరిశీలించి నష్టపరిహారం చెల్లించి తనను ఆదుకోవాలని దేముడు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆదేశాలను పాటించని ప్రభుత్వ విద్యాసంస్థలు

### జోరువానలోనూ నర్సీపట్నంలో తెరిచిన ప్రభుత్వ పాటిటెక్నిక్ కళాశాల




**నర్సీపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మిచౌంగ్ తుపాను కారణంగా అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అయితే నర్సీపట్నంలో ప్రభుత్వం ప్రభుత్వం ఆదేశాలను ఇక్కడ ప్రభుత్వ కళాశాల అధికారులు పెడచెవిన పెట్టారు. సోమవారం రాత్రి నుంచి నర్సీపట్నంలో బోరున వర్షం కురుస్తున్నప్పటికీ మంగళవారం నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యధావిధిగా తెరిచారు. విద్యార్థులు తడుచుకుంటూ కళాశాలకు రావలసిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా అనకాపల్లి జిల్లా యలమంచిలిలో ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాల తెరిచి యధావిధిగా క్లాసులు నిర్వహించిందని ఎస్ఎఫ్ఐ జిఆల్ల అధ్యక్షుడు జి.గీతాకృష్ణ ఆరోపించారు. ఇందుకు నర్సీపట్నంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసిన కళాశాల అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్టు గీతాకృష్ణ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించుకుండా ఇష్టారాజ్యంగా కళాశాలలు నిర్వహిస్తున్న ఇటు ప్రభు&్వ అటు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రకటరీ ఎం.ప్రసాద్, ఎ.రాజు, కిరణ్, అర్జున్, వెంకటేష్, మహీంద్ర, సంపత్, కుశ, ప్రసాద్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పరిశీలించిన ఎంఈఓ నాగభూషణరావు



**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతం ఏర్పడి తుఫాను కారణంగా నాగవలి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూషణరావు అన్నారు. నాగావళి నదిపరివా హక ప్రాంత గ్రామాలైన సుంకి తదితర గ్రామాలను మంగళ వారం పరిశీలించారు. ఈసంద ర్భంగా తుఫాను పై ప్రజలకు తగు సూచనలు సలహాలను అందజేశారు. అదే విధంగా అత్యవసరమైతే తప్ప బయ టకు వెళ్ళవద్దని ప్రజలకు సూచించారు. అనంతరం ఎంఈ ఓ నాగభూషణరావు మాట్లాడు తూ తుఫాన్ కారణంగా భారీ గాలులు వీచే అవకాశం ఉన్న ట్లు వాతావరణ శాఖ హెచ్చరిం చిన నేపద్యంలో ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసు కోవాలని కోరారు. తుఫాన్ కారణంగా ఆయా గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా ఉండేలా రక్షిత మంచినీటి పథకాల్లో పూర్తిస్థాయిలో నీరు నిలువ చేయడం జరిగిందన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పెంకుటిల్లు



**మాకవరపాలెం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షానికి మాకవరపాలెం మండలం జి.వెంకటాపురం గ్రామానికి చెందిన గజ్జి గోవిందమ్మ పెంకుటిల్లు పైకప్పు కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న సచివాలయ మహిళా సంరక్షణ అసిస్టెంట్ గోవిందమ్మ కుటుంబాన్ని అంగన్వాడీ సెంటర్‌కు తరలించారు. మండలంలో ఎక్కడైనా తుపాను ప్రభావంతో ఎలాంటి నష్టం జరిగిన వెంటనే సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ ప్రసాదరావు సూచించారు.

## వరి పంటలకు అపార నష్టం



**మాకవరపాలెం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలంలో తుపాన్ వర్షానికి పలు గ్రామాల్లో కోత కోసిన వరి పనలు నీటమునిగాయి. అనేక గ్రామాల్లో రైతులు వరి కోతలు పూర్తి చేసి పొలాల్లోనే వరి పనులు వదిలేశారు. తుపాన్ వర్షాలు కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట దెబ్బతింది. దీంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.6.82 లక్షల నిధులు మంజూరు



**నర్సీపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో పలువురుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 6.82లక్షల నిదులు మంజూ రయ్యాయి. ఈ మేరకు ఈ నిధులకు సంబంధించి ఆయా బాధిత కులుంబ సభ్యులకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం ఎంబీపట్నంకు చెందిన సుర్ల రమణ ఏలేరు కాలువలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో అతని భార్య రమణమ్మకు రూ. 2లక్షలు, వేములూరి చిట్టిబాబు కరోనా సమయంలో మృతి చెందడంతో భార్య వేములూరి భారతికు రూ. 5లక్షలు, నర్సీపట్నం మున్సిపాలిటీకి చెందిన సిరసపల్లి వరహాలకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ. 35వేలు మొత్తం ఈ ముగ్గురు బాధితులకు మొత్తం రూ. 4లక్షల 35వేలు మంజూరయ్యాయి. ఆయా బాధితులకు చెక్కులను ఎమ్మెల్యే గణేష్ అందజేశారు. అలాగే మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారానికి చెందిన అంజూరి భాగ్యలక్ష్మీకు రూ. 1.40లక్షలు, బిక్కవోలు ప్రసాద్‌కు రూ. 35వేలు, లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన సామిరెడ్డి నాగవెంకటరమణకు రూ. 72వేలు, ఇలా ఈ ముగ్గురుకు కలిపి మొత్తం రూ. 2.47లక్షల నిధులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి,. ఈ నిధులకు సంబంధించి చెక్కును ఆయా బాధిత కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితులకు అటు ముఖ్యమంత్రికి ఇటు ఎమ్మెల్యే గణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా భక్తిశ్రద్ధలతో సూలాల మహోత్సవం

**మునగపాక, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగులపల్లి మూలపేట గ్రామాల్లో సాంబమూర్తి పార్వతుల సూలాల మహోత్సవం సోమవారం రాత్రి ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొక్కుబడి సూలాలతో అధిక సంఖ్యలో మహిళలు సూలాలు వేసి శివునికి రక్త తర్పన చేశారు. తుఫాన్ కారణంగా వర్షం పడుతున్నప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో ఈ సులాల మహోత్సవంలో పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తగా గర్భిణీలను ఆసుపత్రికి తరలింపు

### వైద్యాధికారి శ్రీనివాస్



**రావికమతం, డిసెంబర్ 5, మేజర్ న్యూస్:** తుఫాన్ నేపథ్యంలో ఈనెల 10లోగా ప్రసవం అయ్యే అవకాశం ఉన్న పదిమంది గర్భిణీలను సమీప ఆసుప త్రులకు పంపేమని రావికమతం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీని వాస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ నేప థ్యంలో రహదారులు దెబ్బ తినడం వలన రాకపోకలకు అవరోధం ఏర్పడే అవకా శమునందున ఈనెల 10వ తేదీ లోగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాలు జరిగే వారిలో నలుగురు గర్భిణీలను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి మరొక గర్భిణీని అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు తరలించమన్నారు మరొక గర్భిణీ రావికమతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తమ పరిరక్షణలో ఉన్నారని తెలిపారు. తోటకూర పాలెం చెందిన గర్భిణీ ఏ ఆసుపత్రికి వెళ్ళడానికి నిరాకరించడంతో ఆమె వద్ద ఏఎన్ఎం నందిని పర్యవేక్షణ నిమిత్తం ఉంచమని చెప్పారు. ఇ నెల 10 లోగా ప్రసవం అయ్యే మేడివాడ కు హేమలత విజయనగరం గుడ్డిప కు చెందిన మేఘన అన్నవరం వెళ్లిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారని వైద్యాధికారి శ్రీనివాస్

## తుఫాన్ తో అతలాకుతలమైన వరి పంటలు

### - లబోదిబోమంటున్న రైతులు
### - ఆదుకోవాలని కోరుతున్న రైతు సంఘం నాయకులు



**మునగపాక, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మునగపాక మండలంలోని చేతికి వచ్చిన వరి పంట నీట మునగడంతో రైతులంతా లబోదిబో మంటున్నారు. వరి నాటిన దగ్గర నుండి వర్షాలు పడకపోయినా మోటార్ల ద్వారా, సాగునీటి కాలువల ద్వారా పంటను కాపాడుకొని కోత వరకు జాగ్రత్తగా చూసుకుని వచ్చిన పంట నేడు భారీ వర్షాలకు నేలమట్టం కావడంతో రైతులంతా ఇంతవరకు పెట్టిన పెట్టుబడి పోగా శ్రమ కూడా నష్టపోగా పంట చేతికి వచ్చే సమయంలో ఈ కష్టాలు ఎదురయ్యాయని ఆవేదం చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఆసరాగా నిలబడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, రైతు సంఘ నాయకులు బుద్ధ రంగారావు కౌలు సంఘ నాయకులు కే రామ సదాశివరావు కోరుతున్నారు.

## వంట గ్యాస్ సిలిండర్లు గొడవన్ వద్దే డెలివిరి

### సాయి చరిష్మా ఏజెన్సీ యజమాని రాజ్యలక్ష్మి

**రావికమతం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** వంట గ్యాస్ సిలిండర్లు గొడవన్ వద్ద మాత్రమే డెలివరీ ఇస్తామని స్థానిక హెచ్పీ గ్యాస్ డీలర్ అయినా సాయి చరిష్మా ఏజెన్సీ యజమాని రాజ్యలక్ష్మి తెలిపారు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ కి సంబంధించిన కొత్త కనెక్షన్లు బదిలీలు ఫిర్యాదులు, ఆఫ్ లైన్ బుకింగ్ కార్యకలాపాలుకు మాత్రమే మండల కేంద్రం నవోదయ కాన్వెంట్ వద్ద ఉన్న తమ కార్యాలయానికి వినియోగదారులు రావాలని కోరారు డోర్ డెలివరీ కి సంబంధించిన సిబ్బంది నగదు లావాదేవీలకు తమ కార్యాలయమునకు కాళీ సిలిండర్ వాహనాలపై రావడం జరుగుతుందన్నారు ఈ వాహనాలు చూసి నిండు సిలిండర్ లు కూడా ఇక్కడే డెలివరీ ఇస్తున్నామన్న అపోహతో కొంతమంది వినియోగదారులు ఆఫీసుకు తరలి వస్తున్నారన్నారు ఇకపై నిండు సిలిండర్లకు మండల కేంద్రం పెట్రోల్ బంక్ అవతల ఉన్న గొడవన్ వెళ్ళాలనీ కోరారు. గ్రామ పొలిమేరలో ఉన్న గొడవన్ వద్ద గ్యాస్ డెలివరీ వాహనాలు కు రక్షణ లేనందున వాహనాలకు సంబంధించిన టైర్లు ఇతర భాగాలు చోరీకి గురవుతున్నందున కాళీ సిలిండర్ ల తో ఉన్న వాహనాలను ఆఫీస్ వద్ద నిలుపు చేస్తున్నామని తెలిపారు వీటి వలన ఎటువంటి ప్రమాదాలు సంభవించే అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. తమ ఏజెన్సీ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన సేవలు సజావుగా కొనసాగేందుకు వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

## ప్రతీ నెల 1000 ఆర్థిక సహాయంల్లో చంద్రమోహన్

### - చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యులు

**చింతపల్లి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యులు. ప్రతీ నెల 1000 రూపాయల ఆర్థిక సహాయం క్రమం తప్ప కుండా ప్రతినెల 5 వ తేదీన నేరుగా కిల్లో చంద్రమోహన్ ఇంటికి నేరుగా వెళ్లి సహాయం చేస్తామని ఈ సందర్భంగా చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూన బోయిన రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దూనబోయిన రమ ణ, సాగిన జగన్ పంతులు, గంగల శివ, కిముడు బిలస్కర్ పాల్గొన్నారు.

## స్వయం సహాయక గ్రామసంఘాల నిధులు బొక్కేస్తున్న అధికారులు

### - వెలుగులోకి వచ్చిన వెలుగు అధికారుల భాగోతం
### - బడా అధికారులకు షోకాజు నోటీసులు దిక్కువస్థాయిలకు సస్పెండ్‌లా?

**నర్సీపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘాలకు సంబంధించి గ్రామసంఘాలకు బ్యాంకుల రుణాలు ఇప్పించినట్టు ఇప్పించి ఆయా సంఘాల మహిళలకు ఇవ్వకుండా వెలుగు అధికారులు బొక్కేస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందినా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పూర్తిస్థాయి ఆధారాలకు ఫిర్యాదులు అందడంతో తూతూ మంత్రంగా నలుగురు వెలుగు అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేసి చేతులు దులిపేసుకున్న అధికారులు దిగువస్థాయి ఉద్యోగి సీసీని సస్పెండ్ చేయడం ఏమిటని సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి ప్రశ్నిస్తున్నారు. మంగళవారం ఆయన ఇక్కడ స్థానిక విలేకర్లతో ఇదే విషయమై మాట్లాడుతూ జిల్లా కేంద్రం అనకాపల్లి మండలంలో ఒక వివోఏ రూ. 2కోట్లు స్వాహా చేసి కనిపించకుండా పోయాడు. అతను ఎవరో తెలిసి కూడా డీఆర్‌డిఏ అధికారులు ఏమాత్రం చర్యలు చేపట్టకుండా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించారని ఆరోపించారు. అది అలా అప్పట్లో వదిలివేయంతోనే వెలుగు అధికారులు గ్రామసంఘాల నిధులు కాజేయడం పనిగా పెట్టుకున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పుడు కూడా జిల్లా కేంద్రం అనకాపల్లి మండలంలో గుండాల వీధి గ్రామ సంఘం 1, 2లలో గవరపేట, కొత్తవీధి పరిధిలో వున్న యూపీఐ బ్యాంకులో వున్న అకౌంట్లను బీవోఐ అనకాపల్లి, డీసీసీబీ అనకాపల్లి, ఏపీజీవీబీ తుంపాల, , యుబీఐ తుంపాల, బీవోఎం అనకాపల్లి. హెచ్‌డీఎఫ్‌సీ అనకాపల్లి, ఎస్‌బీఐ మునగపాక, ఎస్‌బీఐ కశింకోట బ్రాంచ్‌లకు మార్చేసి వారికి అనుకూలంగా వున్న వారిని గ్రూపులుగా చేసి కొత్త గ్రూపులుగా సృష్టించి ఒక్కొక్క గ్రూపుకు రూ. లక్ష నుంచి 15లక్షల వరకు రుణాలు ఇప్పించి దానిలో ఒకరిద్దరికి మాత్రమే ఇచ్చి వెలుగు అధికారులు ఆ సొమ్ము మెక్కేశారని ఆర్‌టీఐ నరసింహమూర్తి ఆరోపించారు. ఈ తంతు గత మూడేళ్లగా జరుగుతుందన్నారు. ఇదంతా వెలుగు ఉన్నతాధికారులకు తెలిజే జరుఉగుతుందని ఆరోపించారు. ఇదే తరహాలో నర్సీపట్నం, యలమంచిలి, చోడవరం క్లస్టర్లలో కూడా వెలుగు అధికారులు ఈ దందా కొనసాగిస్తున్నా రని దుయ్యబట్టారు. కొత్తగా నిధులు చేసేందుకు ప్రణాళిక రచించి గతంలో నిధులు గోల్‌మాల్ అయ్యాయంటూ అందుకు సంబంధించి ప్రాజెక్టు మేనేజర్ డైజీ, ఆర్‌సీ ధర్మారావు, ఆర్‌పీఎం చంద్ర కళ, డీపీఎం కుమారస్వామి, ఏపీఎం నీలాచలంలకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులిపేసుకుంటూ దిగువస్థాయి ఉద్యోగి అయిన సీసీ లక్ష్మీని సస్పెండ్ చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నిం చారు. స్త్రీ నిధి నిధులు కూడా మాయం చేస్తున్న వెలుగు అధికారులు అనకాపల్లి మండలంలో స్త్రీనిధి యొక్క రుణాలను బినామీపేర్లతో తీఉకుని బట్లలపూడి గ్రామ సంఘం ద్వారా రూ. 30లక్షలు వెలుగు అధికారులు పంచేసుకున్నారన్నారు. అలాగే మండల కేంద్రం చోడవరం, చోడవరం మండలం చీడికాడ, నక్కపల్లి మండలం వేంపాడులోనూ రుణాలను బినామీ పేర్లతో వెలుగు అధికారులు స్వాహా చేశారన్నారు. ఈ విషయాలు ఒక్కొక్కటి బయటకు వస్తుండటంతో వెలుగు అధికారులు ఆయా బ్యాంకులకు వెళ్లి బ్యాంకు అధికారులకు వున్నది లేనిది చెప్పి వారికి చేతివాట కల్పించి దర్యాప్తు జరగకుండా చేస్తున్నారని ఆర్‌ఐటీ నరసింహూర్తి ఆరోపించారు. అలాగే రాంబిల్లి మండలం నుంచి 18లక్షల నిధులు గోల్‌మాల్ చేశారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి థర్డ్‌పార్టీ విచారణ జరిపించి బాధ్యులపై అధికారులపై చర్యలు తీసుకుని దిగువస్థాయి ఉద్యోగులను కాపాడాలని ఆయన కోరారు. దిగువస్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ డ్వాక్రా సంఘాల నిధులు లక్షల్లో బొక్కేస్తున్న బడా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్‌టీఐ జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు.

## గ్రామాల్లో మహిళా సంఘాలకు అభివృద్ధి పనులు చేపట్టలి!

### - అప్పగించాలని దాదాపుగా నిర్ణయానికి వచ్చిన ప్రభుత్వం
### - ఇందుకు అనుగుణంగా అధికారులకు మార్గదర్శకాలు విడుదల

**గరుగుబిల్లి, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులు త్వరిత గతి న పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం మంజూరు చేస్తున్న పలు అభివృద్ధి పనులు చేపట్టే బాధ్యతను మహిళా సంఘాల కు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామపంచా యతీల్లో ప్రజలకు పూర్తి స్థాయిలో త్రాగునీరు సరఫరా చేసేందుకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ పనులను మహిళా సంఘాల ద్వారా చేయించాలని నిర్ణయిం చిన ప్రభుత్వం ఇందుకు అనుగుణంగా మార్గదర్శ కాలను విడుదల చేసింది. ప్రభు త్వం జలజీవన్ మిషన్ పనులు మహిళా సంఘాలకు అప్పగిం చాలని ప్రభుత్వం నిర్ణ యానికి వచ్చిన నేపథ్యంలో గ్రామపంచాయతీల వారిగా తీర్మానా లను సిద్ధంచేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజ శేఖర్ గ్రామీణా భివృద్ధిశాఖ (డిఆర్ డిఏ)అధికారులను ఆదేశించారు. ఈమేరకు మండ ల వైయస్సార్ క్రాంతి పదం అధి కారులకు ఉత్తర్వులు అందిన నేపథ్యంలో ప్రతి గ్రామ పంచా యతీ నుంచి తొమ్మిది మంది మహిళా సంఘాల సభ్యులు తోపాటు మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ గ్రామ పంచాయతీ కార్య దర్శి లు కమిటీగా ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అభి వృద్ధి పనులు ఈ కమిటీ ఆధ్వ ర్యం లో జరగనున్నాయి. ప్రభు త్వం మంజూరు చేస్తున్న అభి వృద్ధి పనులు సకాలంలో పూర్తి కాక నిలిచిపోతుండడంతో




గ్రామ పంచాయతీల్లో మహిళా సంఘాల ద్వారా అభివృద్ధి పనులను చేయించాలని భావిం చిన ప్రభుత్వం అప్పగించేం దుకు నిర్ణ యం తీసుకున్నట్లు తెలుస్తోంది. మండలానికి సంబం ధించి 21 గ్రామపంచా యతీల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో మండ ల వైయస్సార్ క్రాంతి పదం అధికారులు తీర్మానా లను సిద్ధం చేశారు. ఉన్నతాధి కారుల నుంచి ఆదేశాలు అందిన వెంటనే మండల ఆర్డ బ్ల్యూఎస్ జేఈ గోపి గౌరీశంక ర్రావుకు తీర్మానాలను అందజే య నున్నామని మండల వైయ స్సార్ క్రాంతి పదం ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు.